www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 137 | శనివారం 6, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




# బిజీ బిజీగా సీఎం రేవంత్

## యూపిపిఎస్సీ చైర్మన్ మనోజ్ సోనీతో భేటీ





2లో




కాంగ్రెస్ పార్టీలో చేరిన షర్మిల ఢిల్లీలోనే ఉంటూ అక్కడి అగ్ర నేతలందరితో భేటి అవుతున్నారు. శుక్రవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో వైఎస్ షర్మిలా రెడ్డి సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సమావేశంలో మాణిక్కం ఠాగూర్ కూడా పాల్గొన్నారు.

2లో

# హస్తినలోనే షర్మిల మకాం

## కెసి వేణుగోపాల్, ఖర్గేలతో విడివిడిగా భేటీ



## నామినేటెడ్ ఎమ్మెల్సీల పిటీషన్‌ను వాయిదా వేసిన హైకోర్టు..

వార్త 2లో

## హైకోర్టు కొత్త భవనం కోసం వందెకరాలు

### జివో జారీ చేసిన రేవంత్ ప్రభుత్వం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :
తెలంగాణ కొత్త హైకోర్టు భవనానికి 100 ఎకరాల్లో భూమి కేటాయింపు జరిగింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్, ప్రేమావతిపేటలోని స్థలం మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో 55 జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఆదేశాలిచ్చింది. గత నెలలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు ఎంసీహెచ్ఆర్డీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ప్రస్తుత భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్తది నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే నూతన హైకోర్టు నిర్మాణానికి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగి కిడ్నాప్ కలకలం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :
హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగి కిడ్నాప్ నకు గురైన ఘటన కలకలం రేపుతోంది. గుర్తు తెలియని వ్యక్తులు ఐటీ ఉద్యోగి గుర్రం సురేంద్ర బాబును నిన్న సాయంత్రం కిడ్నాప్ చేశారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేర్ ఆసుపత్రి వద్ద కిడ్నాప్ జరిగింది. కారులో వచ్చిన దుండగులు బాధితుడిని తీసుకెళ్లారు. కిడ్నాప్ చేసిన దుండగులు సదరు ఉద్యోగి భార్యకు ఫోన్ చేసి రూ. 60 లక్షలు డిమాండ్ చేస్తున్నారు. బాధితుడి భార్యకు వీరు వైఫై కాల్స్ చేస్తున్నారు. గుర్రం సురేంద్ర బాబు తన కుటుంబంతో కలిసి కేపీహెచ్బీ కాలనీలో ఉంటున్నారు. కిడ్నాప్ గురించి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అలర్ట్ అయ్యారు. కిడ్నాపర్లను పట్టుకునేందుకు నాలుగు పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి.



# కాళేశ్వరంపై విచారణ అనగానే వణుకు

- అక్రమాల్లో ఎవరి వాటా ఎంతో తేలుతుంది
- మంచిని జీర్ణించుకోలేకే కెటిఆర్ చిల్లర మాటలు
- తొమ్మిదిన్నరేళ్లు కాళేశ్వరం వణుకు
- బిఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఘాటు విమర్శలు

వార్త 2లో



ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం రెండురోజుల పర్యటన ముగిసింది. ఏఐసీసీ నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల సన్నాహక భేటీలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన రేవంత్, ఉత్తమ్.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌లతో విడివిడిగా భేటీ అయ్యారు. శుక్రవారం రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో సమావేశమయ్యారు.

# ఆ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు



2లో



వివరాలు 2లో..

# బిఆర్ఎస్‌లో భగ్గుమన్న వర్గవిభేదాలు

## తాండూరుపై సమీక్షలో పట్నం,పైలట్ వర్గాల ఘర్షణ

బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించిన వేళ పార్టీలో విభేదాలు భగ్గుమంటున్నాయి. తాజాగా తాండూరుకు సంబంధించి నేతల మధ్య రచ్చ సాగింది. ఆయా జిల్లాలకు సంబంధించిన ఎంపీ స్థానాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు కసరత్తు చేస్తున్నారు.



## వీరయ్యకు డాక్టరేట్

వార్త 2లో

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఆరుగురు మృతి

మహబూబ్ నగర్:
మహబూబ్‌నగర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బాలానగర్ సమీపంలో ఆగివున్న ఆటోను వేగంగా వచ్చిన డీసీఎం ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి



# బిజీ బిజీగా సీఎం రేవంత్

## యూపిపిఎస్సీ ఛైర్మన్ మనోజ్ సోనీతో భేటీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి రెండో రోజు బిజీగా పర్యటన కొనసాగుతోంది. యూపీఎస్ సీ ఛైర్మన్ మనోజ్ సోనీతో భేటీ అయ్యారు. రేవంత్ తో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి , మరో ఇద్దరు ఐఏఎస్‌లు ఉన్నారు. యూపిపిఎస్సీ పనితీరు పరిశీలన, పరీక్షల నిర్వహణతో పాటు ఇతర అంశాలపై అధ్యయనం చేస్తున్నారు. అధికారంలోకి రాగానే టీఎస్ పీఎస్ సీని ప్రక్షాళన చేస్తామన్న రేవంత్..ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే టీఎస్ పీఎస్ సీ బోర్డులోని చాలా మంది అధికారులు రాజీనామా చేశారు. కేరళలో ఇప్పటికే పర్యటించి...అక్కడి సర్వీస్ కమిషన్ పనితీరును పరిశీలించింది అధికారుల బృంద పరిశీలించింది. ఈ క్రమంలోనే యూపీఎస్సీ ఛైర్మన్‌తో చర్చించిట్లు సమాచారం. యూపిపిఎస్స తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పటిష్టం చేయాలని సిఎం రేవంత్ పట్టుదలగా ఉన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. గురువారం ఏఐసీసీ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు ముగ్గురు కేంద్ర మంత్రులను ఆయన కలిశారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయడం లక్ష్యంగా ఆయన ప్రభుత్వ చర్యలను వేగవంతం చేశారు. ఉదయం 11 గంటలకు యూపీఎస్సీ చైర్మన్ డాక్టర్ మనోజ్ సోనీని రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మరికొందరు ఉన్నతాధికారులు కలిశారు. యూపీఎస్సీ పనితీరు పరిశీలించి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ ఇతర అంశాలను సీఎం రేవంత్ రెడ్డి, అధికారులు అధ్యయనం చేస్తున్నారు.

# హస్తినలోనే షర్మిల మకాం

## కెసి వేణుగోపాల్, ఖర్గేలతో విడివిడిగా భేటీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీలో చేరిన షర్మిల ఢిల్లీలోనే ఉంటూ అక్కడి అగ్ర నేతలందరితో భేటి అవుతున్నారు. శుక్రవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో వైఎస్ షర్మిలా రెడ్డి సమావేశమ య్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సమావేశంలో మాణిక్కం ఠాగూర్ కూడా పాల్గొన్నారు. ఉదయం కేసీ వేణుగోపాల్‌ను షర్మిలారెడ్డి కలిశారు. ఆమె తన రోల్ ఏమిటో తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు. అలాగే తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారన్నదానిపై ఆసక్తిగా ఉన్నారు. మరోవైపు ఎపిలోనూ ఆమె రాకకోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ దేశంలో అతి పెద్ద లౌకిక పార్టీ. అది దేశ సంస్కృతిని కాపాడింది. ఈ దేశ పునాదిని నిర్మించింది కాంగ్రెస్ పార్టీయే. దేశంలో అన్ని వర్గాలకు సేవలందించింది. రాహుల్ భారత్ జోడో యాత్ర ద్వారా భారత ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు. ఆయన వల్లే కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించింది. తెలంగాణలో కూడా గెలవడం ఖాయమని తెలిసి.. కేసీఆర్ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండేందుకు కాంగ్రెస్ కు మద్దతిచ్చాను. తెలంగాణలో కాంగ్రెస్ విజయంలో ఆ రకంగా నా పాత్ర కూడా ఉన్నందుకు సంతోషంగా ఉంది. కుల, మత. వర్గ తేడాల్లేకుండా ప్రతి సెవర్గానికీ నమ్మకం కలిగించే పార్టీ కాంగ్రెస్. రాహుల్, ఖర్గే నాయకత్వంలో ప్రజలకు మేలు చేస్తుందన్న విశ్వాసం నాకుందని పార్టీలో చేరిన తర్వాత షర్మిల తెలిపారు.

# కాళేశ్వరంపై విచారణ అనగానే వణుకు

**అక్రమాల్లో ఎవరి వాటా ఎంతో తేలుతుంది**

**మంచిని జీర్ణించుకోలేకే కెటిఆర్ చిల్లర మాటలు**

**తొమ్మిడిన్నరేళ్లు తెలంగాణను అడ్డంగా దోచుకున్నారు**

**బిఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఘాటు విమర్శలు**

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటూ నిర్మించిన ప్రాజెక్టు కాళేశ్వరంలో లోపాలపై న్యాయ విచారణ అనగానే మాజీ సీఎం కేసీఆర్ ఆయన తనయుడు, కేటీఆర్‌లో వణుకు మొదలైందని అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లలో అమలు చేయలేని కనీస అవసరాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంటే జీర్ణించుకోలేక కేటీఆర్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మంత్రి కొండా సురేఖ అన్నారు. కాళేశ్వరంపై న్యాయ విచారణ అనగానే.. బీఆర్ఎస్ అగ్రనేతల్లో,మాజీ మంత్రుల్లో వణుకు మొదలైందన్నారు. అందులో ఎవరెవరి వాటా ఎంత? ప్రజాధనం ఎంత దుర్వినియోగమైందో కక్కించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇంకా నెల కూడా కాలేదు.. కనీసం 100 రోజులు సమయం ఇవ్వకుండా అప్పుడే 100 రోజుల్లో ప్రభుత్వం పడిపోతదని మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ ఏమి మాట్లాడుతున్నారో కొంచెం ఆలోచించి మాట్లాడితే బాగుంటదని మంత్రి సురేఖ హితవు పలికారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం పాటు ప్రజల సొమ్మును దోచుకుని, అడ్డంగా బలిసి.. తెలంగాణ ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కును బీఆర్ఎస్ నేతలు కోల్పోయాని చెప్పారు. వెహికల్స్ 22 కొనుగోలు చేసి విజయ వాడలో పెట్టింది నిజం కాదా? వీవీఐపీల భద్రత కోసం వాహనాలు కొనుగోలు చేయాలని కేబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకుంటే ప్రజలకు ఎందుకు చెప్పలేదు అని ఆమె ప్రశ్నించారు. బిఆర్ఎస్ అక్రమాలను వదిలేది లేదని హెచ్చరించారు.

# నామినేటెడ్ ఎమ్మెల్సీల పిటీషన్‌ను వాయిదా వేసిన హైకోర్టు..

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవులకు నామినేట్ చేసిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టికల్ 171 ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిందని ఆ అభ్యర్ధనను గవర్నర్ ఆపడానికి వీలు లేదని హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్ పై హైకోర్టు విచారణ జరిపింది. క్యాబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ ఆపడానికి వీలు లేదని శ్రవణ్, సత్యనారాయణ తరుపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఆర్టికల్ 361 ప్రకారం ఈ పిటిషన్ కు అర్హత లేదని గవర్నర్ తరుపు కౌన్సిల్ వాదించింది. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు పిటీషన్ మెంటేనబిలిటీ పై విచారణ జరుపుతామని తెలిపింది. తదుపరి విచారణ జనవరి 24 కు వాయిదా వేసింది.

## ఆర్థికంగా చితికిపోయాం..ఆదుకోండి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం రెండురోజుల పర్యటన ముగిసింది. ఏఐసీసీ నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల సన్నాహక భేటీలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన రేవంత్, ఉత్తమ్.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌లతో విడివిడిగా భేటీ అయ్యారు. శుక్రవారం రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో సమావేశమయ్యారు. రక్షణ శాఖ భూములు, కంటోన్మెంట్ సమస్యలపై చర్చించారు.అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు.

# బిఆర్ఎస్‌లో భగ్గుమన్న వర్గవిభేదాలు

## తాండూరుపై సమీక్షలో పట్నం,పైలట్ వర్గాల ఘర్షణ



**హైదరాబాద్,**

బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించిన వేళ పార్టీలో విభేదాలు భగ్గుమంటున్నాయి. తాజాగా తాండూరుకు సంబంధించి నేతల మధ్య రచ్చ సాగింది. ఆయా జిల్లాలకు సంబంధించిన ఎంపీ స్థానాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ భవన్‌లో చేవెళ్ల లోక్‌సభ కు సంబంధించిన సన్నాహక సమావేశం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు సమావేశానికి హాజరయ్యారు. ఒక్కో నియోజకవర్గం నుంచి 100 మందిని ఆహ్వానించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరులో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెంది కాంగ్రెస్ గెలచింది. అప్పటి నుంచి పట్నం మహేందర్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డికి సంబంధించిన రెండు వర్గాలు ఒకరిపై ఒకరు అజమాయిషి చెలాయిస్తున్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలకు పార్టీ కేడర్‌ను సమాయత్తం చేసి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడంపై సమావేశంలో చర్చిస్తున్న సమయంలో తాండూర్ బీఆర్ఎస్ వర్గపోరు మరో మరోసారి భయటపడింది. కేటీఆర్, హరీష్‌రావు మరికొంతమంది సీనియర్ నాయకుల అధ్యక్షతన జరుగుతున్న సమీక్షా సమావేశంలో తాండూర్ నియోజకవర్గ నాయకుల మధ్య వివాదం చెలరేగింది. మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సమావేశంలో మాట్లాడుతుండగా ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. తాండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ని పట్నం మహేందర్‌రెడ్డి భ్రష్టు పట్టించారని...మొన్నటి ఎన్నికల్లో పట్నం మహేందర్‌రెడ్డి అనుచరులు పార్టీకి అనుకూలంగా పనిచేయకపోవడంతోనే పైలెట్ రోహిత్‌రెడ్డి ఓడిపోయారని విమర్శించారు. దీంతో అక్కడే ఉన్న పట్నం మహేందర్‌రెడ్డి వర్గీయులు ÷లైట్ రోహిత్‌రెడ్డి అనుచరులతో వాగ్వాదానికి దిగారు. దీంతో సమావేశం రసాభాసగా మారింది. అదే సమయంలో పట్నం, పైలట్ మధ్య మాట మాట పెరిగి బాహాబాహీకి దిగారు.

# వీరయ్యకు డాక్టరేట్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం నందిపాడుకు చెందిన దైద వీరయ్య ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్శిటీ నుంచి పీహెచ్డీ పట్టాను పొందారు. ఆర్ట్స్ కాలేజీలోని తెలుగు డిపార్ట్ మెంట్ కు చెందిన వీరయ్య దక్కలి కుల విజ్ఞానం – సమగ్ర అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేశారు. తెలుగు శాఖ ఆచార్యులు దాశరథుల నర్సయ్య పర్యవేక్షణలో ఈ పరిశోధన చేశారు. తెలుగుశాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కాశీం ఆధ్వర్యంలో తన పరిశోధనా పత్రాన్ని సమర్పించారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ పట్టణం నందిపాడు ప్రాథమిక విద్యాభాసం, పదో తరగతి మిర్యాలగూడ బకాల్వాడ జడ్పి హెచ్ఎస్ లో, సాకేత జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్, నాగార్జున కాలేజీలో డిగ్రీ, ఎంఏ తెలుగు ఉస్మానియా వర్శిటీ ఆర్ట్స్ కాలేజీలో పూర్తి చేశారు. కుప్పంలోని ద్రావిడ యూనివర్శిటీలో ప్రాజెక్ట్ అసిస్టెంట్ గా పని చేశారు. ఓయూలోని తెలుగు శాఖలో రిసెర్చ్ స్కాలర్గ ప్రవేశం పొంది పరిశోధనను పూర్తి చేశారు. వీరయ్య రాసిన పదికిపైగా ఆర్టికల్స్ పలు జాతీయ, అంతర్జాతీయ మ్యాగజైన్లలో ప్రచురితమయ్యాయి. 2019లో లాంగ్వేజ్ పండిట్ గా వీరయ్య ప్రస్తుతం యాదాద్రి జిల్లాలోని సూరారం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఉస్మానియా వర్శిటీ వేదికగా తెలంగాణ ఉద్యమంతో పాటు పలు సామాజిక ఉద్యమాల్లో క్రియాశీలక పాత్రను పోషించారు.అత్యంత కింది స్థాయి నుంచి వెళ్లి వందేళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా వర్శిటీ నుండి పీహెచ్డీ పట్టా సాధించటంపై వీరయ్య తల్లిదండ్రులు నర్సయ్య, చంద్రకళ ఆనందం వ్యక్తం చేశారు. డాక్టరేట్ పొందిన వీరయ్యకు యూనివర్శిటీ ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, స్నేహితులు, నందిపాడు గ్రామస్తులు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము పలువురు అభినందనలు తెలిపారు.పీహెచ్డీ పట్టా రావటంపై దైద వీరయ్య ఆనందాన్ని వ్యక్తం చేశారు. వందేళ చరిత్ర గల ఓయూలో పీహెచ్డీ పూర్తి చేయటం గర్వంగా ఉందన్నారు. కిందిస్థాయి నుంచి సాగిన ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఎప్పటికి రుణపడి ఉంటానన్నారు. సమాజాభివృద్ధిలో ఎల్లప్పుడూ నా వంతు పాత్ర పోషిస్తాను. విద్యార్థుల భవిష్యత్తుకై కృషి చేస్తానని తెలిపారు.

# కరెంట్ మోటార్ల దొంగల ముఠా గుట్టు రట్టు చేసిన పోలీస్ అధికారులు

**ఐదుగురు దొంగలు అరెస్ట్..,**

**పరార్ లో ముగ్గురు**

**రెండు బైకులు 6,75,000 నగదు స్వాధీనం**

**విలేకరుల సమావేశంలో కేబుల్ వైర్ల దొంగల గుట్టురట్టు చేసిన అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు**

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణంలో శుక్రవారం రోజు సూర్యాపేట జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డి.ఎస్.పి ప్రకాష్ జాదవ్ ,హుజుర్నగర్ సీఐ రామలింగేశ్వర రావు మొదలైన పోలీస్ అధికారులతో కలిసి గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో సూర్యాపేట జిల్లా అడిషనల్ ఏస్పీ నాగేశ్వరావ్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాగార్జున సాగర్ ఎడమ కాలువ కట్టపై సంద్రాల సైదులు మరియు ఇంకో ఇద్దరు వ్యక్తులు కలిసి సాగర్ ఎడమ కాలువ తూముల వద్ద ఉన్న గేట్లకు సంబంధించి ఇత్తడి,వార్మ్ వీల్స్, కవర్స్, బేరింగులు, మరియు కాలువ వెంట ఉన్న రైతుల కరెంట్ మోటార్ల కేబుల్ వైర్లు కట్ చేసి వాటిలో ఉండే కాపర్ వైర్లను దొంగిలిస్తూ, అట్టి దొంగిలించిన కాఫార్ వైర్ సామాగ్రిని ఇత్తడిని నల్లగొండ జిల్లా వేములపల్లికి చెందిన మాదాస్ కోటేష్, మరియు మిర్యాలగూడకు చెందిన అన్నేపూరి కోటేష్ అను వారికి అమ్ముతున్నారు. ఇట్టి పైన పేర్కొన్న వ్యక్తులు నల్లగొండ జిల్లా మాడుగులపల్లి, మిర్యాలగూడ రూరల్,మునగాల, కూసుమంచి, ఖమ్మం రూరల్, ముదిగొండ మొదలైన పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ఎస్పి కాలువలపై దొంగతనాలు జరిగినట్లు అంతేకాకుండా గరిడేపల్లి మండల పరిధిలోని మర్రికుంట, గ్రామ శివారులో పొనుగోడు రిజర్వాయర్ కపూర్య తండా,గ్రామ శివారులో తాళ్లబండ, గ్రామం శివారులోని ఎన్ఎస్పి కాలువల కట్టలపై మొత్తం 23 ప్రాంతాలలో తూములకు సంబంధించిన సామాగ్రి తో పాటు రైతులకు సంబంధించిన విద్యుత్ మోటార్ల యొక్క కేబుల్ వైర్లను, ఆ మోటార్లలోని కాపర్ వైర్ దొంగిలించుకొని పోయి వాటిని కాల్చి దానిలోని రాగి వైర్లను అమ్ముతున్నట్లు వారు తెలిపారు, వారు దొంగతనం చేయడానికి రెండు బైకులు ఆటోపై వస్తుండగా రైతులు అందించిన సమాచారం మేరకు ఉదయం నాలుగు గంటల సమయంలో గరిడేపల్లి ఎస్సై పోసిరెడ్డి వెంకటరెడ్డి ముద్దాయిలను అదుపులోనికి తీసుకున్నట్లు వారి నుండి రెండు బైకులు ఒక ఆటో 5 కేజీల రాగి వైరు తో పాటు 6,75,000 నగదు స్వాధీనం చేసుకొని మొత్తం 14 కేసులు నమోదు చేసి వారిని రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాములు, లక్ష్మి నర్సయ్య, శ్రీకాంత్ నాగరాజు, శంబయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.



# ఆ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు లబ్ధి కలిగిస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ) తెలిపారు. శుక్రవారం నాడు బీఆర్ఎస్ ప్రస్తుత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జిలతో కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... ప్రజలకు లబ్ధి కలిగించే సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయడం పట్ల పార్టీ తరఫున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. గృహలక్ష్మి, దళిత బంధు, గొర్రెల పంపిణీ వంటి పథకాలను రద్దు చేయకుండా లబ్ధిదారుల తరఫున ప్రభుత్వం పైన ఒత్తిడి తెస్తామని చెప్పారు. దళిత బంధు, గొర్రెల పంపిణీ రద్దు చేయడం అంటే బలహీనవర్గాలకు, దళితులకు తీరని ద్రోహం చేసినట్లేనని తెలిపారు. పట్టణాలకు గత ప్రభుత్వం కేటాయించిన నిధులు, ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్ రోడ్ల వంటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా రద్దు చేస్తున్నదని కేటీఆర్ అన్నారు.

# ప్రజాపాలనలో 1,379 దరఖాస్తులు

**ఎంపిడిఒ జ్యోతిలక్ష్మి**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ మండలంలోనీ ఐదు గ్రామాల్లో ఏడో రోజు శుక్రవారం జరిగిన ప్రజాపాలనకు 1,379 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. మండలంలోని వాటర్ ట్యాంక్ తండా గ్రామపంచాయితీలో జరిగిన ప్రజాపాలన నిర్వహణ అధికారులైన తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఏఈ ఆదినారాయణ468 దరఖాస్తులు స్వీకరించారు, దీరవత తండాలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఏఇ ఉమామహేశ్వరిలు 100 దరఖాస్తులు, సమెగనితండాలో సూపరింటండెంట్ పి. కరుణాకర్ రావు, ఎపిఓ కళావతి 185 దరఖాస్తులు, బాదలపురంలో ఎంపిఓ టి. వీరారెడ్డి, డిటి రఘులు 367దరఖాస్తులు తీసుకున్నారు, టీక్యతండలో 259 దరఖాస్తులను ఏఇ మౌనిక, ఎపిఓ కృష్ణమూర్తి స్వీకరించారనీ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారని తెలిపారు.

# గీతం వర్సిటీ బిల్డింగ్‌పై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

**సంగారెడ్డి,**

సంగారెడ్డిలో విషాదం చోటుచేసుకుంది. నగరంలోని గీతం విశ్వవిద్యాలయం లో బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. యూనివర్సిటీ భవనంపై నుంచి దూకి రేణు శ్రీ(18) అనే యువతి శుక్రవారం బలవన్మరణానికి పాల్పడింది. మాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణలపై దర్యాప్తు చేస్తున్నారు. యువతి ఆత్మహత్య చేసుకుంటుండగా తోటి విద్యార్థులు వీడియో తీయగా.. వారిని కూడా పోలీసులు విచారిస్తున్నారు. యాజమాన్యంతోనూ మాట్లాడుతున్నారు.

# ప్రజా పాలన కార్యక్రమం పరిశీలించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ : ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సరైన విధంగా ఆన్ లైన్ లో డేటాను ప్రజా పాలన వెబ్ సైట్ లో నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తుల డేటా పై వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసేటప్పుడు దరకాస్తుదారు పేరు, వారు ఏయే ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు, రేషన్, ఆధార్ కార్డుల వివరాలు, దరకాస్తు పత్రంలో నమోదు చేసిన తదితర సమాచారాన్ని పక్కాగా డేటాను నమోదు చేయాలన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా ఆపరేటర్లు నమోదు చేయాలన్నారు. డిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి ఆరో తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. ఈరోజు నుండే డేటా ఎంట్రీని ప్రారంభించాలని ఆదేశించారు.



జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జనవరి 12వ తేదీ నాటికి ప్రజా పాలన వెబ్ సైట్ లో అన్ని వివరాలు నమోదు చేసే విధంగా అధికారులు, ఆపరేటర్లు కృషి చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అత్యంత జాగ్రత్తగా సరైన వివరాలతో డేటాను నమోదు చేయాలన్నారు. దరఖాస్తు దారుల వివరాలు ఆన్ లైన్లో నమోదు చేసే డేటా తోనే ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతాయి కాబట్టి ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు ఆపరేటర్లు చాలా జాగ్రత్త వహించాలన్నారు. దరఖాస్తు ఫారాలను భద్రంగా



ఉంచాలన్నారు. హైదరాబాద్ లో శిక్షణ పొందిన ఐదుగురు ఆపరేటర్లు ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్థులను ఏవిధంగా ప్రజా పాలన వెబ్ సైట్ లో నమోదు చేయాలనే వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఆపరేటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్డివో శ్రీనివాస్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జడ్పీ సీఈఓ వెంకటేశ్వర్ రావు, ఇతర అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో కేయూ ఆడిట్ అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడిన కిష్టయ్య



**వరంగల్, అక్షిత బ్యూరో:**

కేయూ లో ఏసీబీ ట్రాప్ ఆడిట్ ఆఫీసర్ ఏఅర్ కిష్టయ్యను డబ్బులు తీసుకుకుంటుడగ పట్టుకున్న ఏసీబీ అధికారులు రూ. 50 వేలు తీసుకుంటుండగా పట్టుకున్న ఏ సీబీ అధికారులు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ లో వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తుల కంప్యూటర్లో నమోదు చేయడంపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమ ంలో పాల్గొని తగు సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.

## కొమురవెల్లి మల్లన్న కళ్యాణం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

చేర్యాల,(కొమురవెల్లి) జనవరి 5 అక్షిత ప్రతినిధి:సిద్దిపేట జిల్లా కొమురవెల్లి కొమురవెల్లి మండలంలోని శ్రీ మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం ఈ నెల 7వ తేదీన జరుగుతున్నందున,అందుకు సంబందించిన జాతర ఏర్పాట్లను శుక్రవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ తలారి కీర్తన కిషన్, జెడ్పిటిసి సిద్ధప్ప, ఆలయ ఈవో, పోలీస్ అధికారులు మరియు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి రుజువైతే దేనికైనా సిద్ధం....

- పదవి నుండి స్వచ్ఛందంగా తప్పుకుంటా
- మెజార్టీ సభ్యులు తీర్మాణం మేరకే నిర్ణయం తీసుకున్నాం
- ఏనాడు ఏకపక్ష నిర్ణయం తీసుకోలేదు...
- పదవులు అనుభవించాల్సిన అవసరం లేదు
- రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నా మీద అవినీతి రుజువైతే దేనికైనా సిద్ధం అని రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం అన్నారు. శుక్రవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ తన మీద పెట్టిన అవిశ్వాస తీర్మాణం పై స్పందిస్తూ అవినీతి చేసినట్టు రుజువైతే దేనికైనా సిద్ధం అని, నేనే పదవి నుండి స్వచ్ఛందంగా తప్పుకుని, ఎలాంటి చర్యలకైన సిద్ధమని అన్నారు. గత పనుల విషయంలో మెజార్టీ సభ్యుల తీర్మాణం మేరకే పనులు చేయడం జరిగిందని, నేను ఎనాడు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోలేదని అన్నారు. నాకు పదవులు అనుభవించాల్సిన అవసరం లేదని, నాకు పదవి ఉన్న లేకున్నా ప్రజల సంక్షేమమే ముఖ్యమని అన్నారు. సర్వ సభ్య సమావేశంలో కూడా అందరూ నాపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు అయిన కూడా నేను ఎలాంటి తప్పు చేయలేదని, ఆ మాటలన్నీ వాళ్ళ విజ్ఞతకే వదిలేసానని అన్నారు. ఆ సమావేశం లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ నిధుల విషయంలో ఎంక్వయిరీ జరుపాలని చెప్పిన కూడా ఆగకుండా నాపై అవిశ్వాసం పెట్టారని అన్నారు. నాపై ఎలాంటి ఎంక్వయిరీ చేసిన నేను సిద్దంగా ఉన్నానని, అన్ని రకాల రికార్డులు ముందు పెడతానని ఎంపీపీ అన్నారు. మండల పరిషత్ కి సంబంధించి వచ్చే 15 వ ఆర్థిక సంఘం నిధులు ఎంత కావాలి అనే విషయం కూడా మెజార్టీ సభ్యుల అభిప్రాయాలు మేరకే పంపించామని, దాని ఆధారంగానే ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ ఎంపీటీసీ లు గోరిగే నర్సింహా, దోమల సతీష్, వేమవరపు సుధీర్ బాబు, గాదె పారిజాత, కో ఆప్షన్ సభ్యులు ఎండీ.అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో జోరుగా మాస్ కాఫీయింగ్...!

కళాశాలల రిజల్ట్స్ కోసం యజమానుల తాపత్రయం....

విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం...!

మాస్ కాఫీయింగ్ మామూలే అన్న ఇన్విజిలేటర్లు..

మాస్ కాఫీయింగ్ పట్టించుకోని అధికారులు..





**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

ప్రవేట్ కళాశాలల యజమానులు ఒకరితో ఒకరు అండర్ స్టాండింగ్...? కళాశాల రిజల్ట్స్ కోసం తాపాత్రయం.. విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం...మా స్టూడెంట్లకు మీ కళాశాలలో సెంటర్ ఉంది.. మీ స్టూడెంట్లకు మా కళాశాలలో సెంటర్ ఉంది.. మీ స్టూడెంట్లకు కళాశాలలో సెంటర్ ఉంది.. మీరు మాకు సహకరించండి మేము మీకు సహకరిస్తాం.. అన్ని ప్రైవేట్ కళాశాలల యజమానులు ఒకరితో ఒకరు అండర్ స్టాండింగ్ తో డిగ్రీ పరీక్షల్లో మాస్ కాఫీ నిర్వహిస్తున్నారని విమర్శలు వెలువేత్తు తున్నాయి. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ స్టూడెంట్ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ పరీక్షల స్టూడెంట్లకు. గత అరు రోజుల క్రితం పరీక్షలు.ప్రారంభమ య్యాయి.. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఐదు పరీక్ష కేంద్రాలు ఉన్నాయి విద్యార్థులు పరీక్షల్లో పాస్ అవడంతో పాటు తమ కళాశాల రిజల్ట్స్ ను చూపెట్టుకోవడం కోసం పరీక్ష కేంద్రాలలో కళాశాల నిర్వాహకులే మాస్ కాఫీయింగ్ కు సహకరిస్తున్నారని. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల మాస్ కాపీయింగ్ చిట్టి లేని దర్శనం అధికారంలో సైతం మేనేజ్ చేయ డంతో పరీక్ష కేంద్రాలకు అధికారులు సమాచారం ముందస్తుగా కళాశాల.నిర్వాహకులకు తెలిసిపోవడంతో విద్యార్థులను చేస్తున్నారని స్టూడెంట్లీ బహిరంగ చర్చించుకుంటున్నారు. కళాశాల నిర్వాహకులు పాస్ కాపీయింగ్ సహకరించడంతో స్టూడెంట్ల ఉన్నత చదువు చదవడానికికీలకమైన డిగ్రీలో మాస్ కాపింగు కొట్టి ఉత్తీర్ణులైతే ఉన్నత చదువులో ఎలా రానిస్తారని స్టూడెంట్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారునుందనీ విద్యావేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం

ప్రజా పాలనలో దేవాదాయ,అటవీ శాఖ మంత్రి సురేఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ గ్రేటర్ వరంగల్ పరిదిలోని 12వ డివిజన్ దేశాయిపేట షాదీఖానా లో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ, శఖామాత్యులు కొండ సురేఖ ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని దరఖాస్తుల ప్రక్రియ అనంతరం మిగతా సంక్షేమ పథకాలు అన్నీ కూడా అమలు చేస్తామని మంత్రి తెలియజేశారు లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని దరఖాస్తుల ప్రక్రియలో ఎవరు కూడా డబ్బులు ఇవ్వవద్దని డాటా ఎంట్రీ ఆపరేటర్లు క్షుణ్ణంగా దరఖాస్తులు పరిశీలించి నమోదు చేయాలని నమోదు ప్రక్రియలో ఎటువంటి తప్పులు లేకుండా సక్రమంగా నమోదు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ కమీషనర్ రీజ్వాన్ బాషా ,సిబ్బంది తో పాటు స్థానికులు పాలడుగుల నిర్మల అనూష నికిత,శ్రీకాంత్,జూలూరి ఉమా,లు మంత్రిని సన్మానించారు. డివిజన్ బాధ్యులు కంకల,సదానందం, గోపాల నవీన్ రాజు, వనపర్తి శ్రీనివాస్ జూలూరి శ్రీధర్ పొగాకు రామకృష్ణ నాగరాజు స్వామి ధర్మ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి కళ్యాణోత్సవ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అడిషనల్ డిసిపి



**చేర్యాల, జనవరి 5 అక్షిత ప్రతినిధి:**

సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని శ్రీమల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ ఆదేశాల మేరకు, శుక్రవారం స్వామి వారి కళ్యాణోత్సవ పనులను జిల్లా అడిషనల్ డిసిపి అడ్మిన్ అందే శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పోలీస్ అధికారులకు ఎండోమెంట్, ఎలక్ట్రిసిటీ, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూ, గ్రామపంచాయతీ అధికారులకు, సిబ్బందికి భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ఈనెల 7న మల్లికార్జున స్వామి కళ్యాణము జరుగు తోట బావి, శీఘ్రదర్శనం, స్పెషల్ దర్శనం, జనరల్ దర్శనం ఏర్పాటుచేసిన క్యూ లైన్ లను మరియు కళ్యాణ కట్ట వద్ద విఐపి గ్యాలరీ, జనరల్ గ్యాలరీ, కళ్యాణం జరిగిన తర్వాత భక్తులు సందర్శించే ఇన్కమింగ్ అవుట్ గోయింగ్ ప్రదేశాలను విఐపి పార్కింగ్ జనరల్ పార్కింగ్ ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పోలీస్ కంట్రోల్ రూమ్ ను కమ్యూనికేషన్ గురించి విహెచ్ఎఫ్ సెట్స్ ఏర్పాటు చేయడం తో పాటు , భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ సతీష్, దేవస్థాన ఈవో బాలాజీ, అసిస్టెంట్ ఈవో అంజయ్య, చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు, మద్దూర్ ఎస్ఐ యూనిస్ హైమద్ అలీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాముని ఆలయ బూమి పూజ అక్షింతలు పంపిణీ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో జనవరి 22, తేదీన శ్రీరాముని గుడి ప్రారంభోత్సవం సందర్భంగా. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో "అయోధ్య శ్రీ సీతారామలవారి పూజిత పవిత్రమైన అక్షితల వితరణ మహోత్సవము "జనవరి 1 నుండి 15 వరకు గడప గడపకి అ పవిత్రమైన అక్షితల ప్రజలకు అందజేయడం జరుగుతుందనీ. శ్రీరాముని పుణ్యకార్యాములో అందరూ పాల్గొని తమ జన్మ తరించుకోవాలని జనవరి 22వ తేదీన ప్రజలందరూ దీపావళి పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు. అదే రోజున కాజీపేట లక్ష్మి కూరగాయల మార్కెట్లో కళ్యాణోత్సవం, మహా అన్నదానం కార్యక్రమం ఉంటుందనీ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, మణికుమార్ ,సాంబులు ,బన్నీ, యాదలక్ష్మి ,పద్మ ,ఎల్లమ్మ ,పద్మ సుజాత ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# ఎవరి మేలు కోసం భూమి హక్కుల చట్టం?



రాష్ట్ర ప్రభుత్వం భూహక్కుల చట్టం ఎ.పి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/2023 అక్టోబర్ 31 నుండి అమలులోకి వచ్చే విధంగా జీవో నెంబర్ 572 విడుదల చేసింది. ఈ చట్టం వల్ల రైతులకు, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని రైతులకు సమగ్ర హక్కుల రికార్డు తయారవుతుందని చెప్తున్నది.కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ లోని నీతి ఆయోగ్ ఈ చట్టాన్ని ప్రతిపాదించింది. మోడల్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ రూపొందించింది. అన్ని రాష్ట్రాలు చట్టాలు చేయాలని కోరింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టాన్ని రూపొందించి రాష్ట్రపతి ఆమోదానికి పంపడం, రాష్ట్రపతి ఆమోదం పొందడంతో అక్టోబర్ 31 నుండి అమలుకు పూనుకున్నది. కేంద్ర ప్రభుత్వం మోడల్ యాక్ట్ రూపొందించే క్రమంలో కొన్ని నిర్ధారణలు ప్రకటించింది.

1.దశాబ్దాల పాటు (సగటు 20 సంవత్సరాలు) సాగుతున్న కోర్టు లిటిగేషన్లను అరికట్టి మూడు సంవత్సరాలలో ప్రజలకు వివాదాలు లేని రికార్డు తయారు చేయడం.

2. ప్రభుత్వానికి, పెట్టుబడిదారులకు, మౌళిక సదుపాయాలు కల్పించే వారికి అవరోధాలు లేకుండా చూడడం-భూమి మార్కెట్‌ను అభివృద్ధి పరచడం.
3. పట్టణ, గ్రామీణ సంస్థల ఆదాయాలు పెంచడం.
4. సన్న చిన్నకారు రైతులకు పరపతి కల్పించడం.
5.పట్టణీకరణలో పెరుగుతున్న గృహ అవసరాలు తీర్చడం.6. బినామీ ట్రాన్సాక్షన్లు అరికట్టడం, బ్లాక్ మనీని అరికట్టడం.ఈ అంశాలను సాధించాలంటే అన్ని రాష్ట్రాలు చట్టం చేయాలంది. అలా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా చట్టం చేసి అమలులోకి తెచ్చింది. రూల్స్ విడుదల చేయవలసి ఉంది. ఈ చట్టం అమలుకు గాను మూడు స్థాయిలలో (1. భూమి రిజిస్ట్రేషన్ అధికారి, 2. అప్పిలేటు అధికారి, 3 భూమి ప్రాధికార సంస్థ) నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేసింది.

### భూ సర్వే

రాష్ట్రంలో గత రెండు సంవత్సరాల నుండి భూముల సర్వే కార్యక్రమం జరుగుతుంది. సర్వేయర్ల ద్వారా కాకుండా డ్రోన్ల ద్వారా సర్వే జరుగుతుంది. వ్యవసాయ భూములతో పాటు గ్రామ కంఠాలు, మంద బయళ్ళు, తదితర భూములన్ని సర్వే చేస్తున్నారు. ఈ సర్వేను పరిశీలిస్తే సరిహద్దులు సక్రమంగా రావడం లేదని వాస్తవ విస్తీర్ణానికి, డ్రోన్‌లు చూపిస్తున్న విస్తీర్ణానికి పొంతన ఉండడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. సర్వే పూర్తయిన గ్రామాలలో పట్టాదారు పుస్తకాలు ఇస్తున్నారు. ల్యాండ్ పార్సిల్‌లో ఉన్న రైతులందరికీ జాయింట్ పట్టాలు ఇస్తున్నారని, క్రయ విక్రయాలకు బ్యాంక్ తనఖాలకు అందరి ఆమోదం కావాలన్న షరతు ఉన్నదని విమర్శలు వచ్చాయి. భూమి రిజిస్ట్రేషన్ అధికారిగా స్థానిక ఎమ్మార్వో ఉండాలి. సంచార మొబైల్ ఎమ్మార్వోగా మరొకరిని నియమించారు.భూ సర్వే పూర్తయిన క్రమంలో గ్రామాలలో రిజిస్ట్రేషన్ అధికారి రికార్డులలో నమోదు చేయాలి. భూమి కలిగిన యజమాని నివాస గృహం లేదా స్థలం కలిగిన యజమాని తమకు ఉన్న హక్కు పత్రాలను రిజిస్ట్రేషన్ అధికారికి అందించాలి. అన్నీ సక్రమంగా ఉంటే నమోదు చేస్తారు. కోర్టు లిటిగేషన్ ఉన్నా, సరిహద్దు వివాదం ఉన్నా, దాయాదుల తగాదాలు ఉన్నా రిజిస్ట్రేషన్ అధికారికి రాతపూర్వకంగా ఇవ్వాలి. ఈ లిటిగేషన్లన్నీ రిజిస్టర్‌లో నమోదు చేసి అప్పిలేట్ అధికారికి తెలియజేస్తారు. రైతుకు పట్టాదారు పాసు పుస్తకం ఇచ్చినా రిజిస్ట్రేషన్ అధికారి దగ్గర డిజిటలైజ్ చేసినదే అధికారయుతంగా ఉంటుంది. ఇది మార్పు చేసే అవకాశం ఉంటుంది. ఇది రైతుకు ఏ మాత్రం క్షేమకరం కాదు. రైతుకు ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకం అధికార పత్రంగా ఉండాలి. రికార్డు అయిన రెండు సంవత్సరాల లోపల ఎవరైనా అప్పీలు అధికారికి అభ్యంతరం దాఖలు చేయవచ్చు. నిరూపణ అయ్యేవరకు పెండింగ్‌లో ఉంటుంది. చట్టంలోని 64వ క్లాజు ప్రకారం నిరూపించుకోలేకపోతే ఆ రైతుకు లేదా స్థల యజమానికి ఆరు మాసాల జైలు, రూ.50 వేలు జరిమానా విధించవచ్చు.

### అప్పిలేటు అధికారి

జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ హోదాకు తగ్గని అధికారిని అప్పిలేటు అధికారిగా నియమిస్తారు. రిజిస్ట్రేషన్ అధికారుల నుండి వచ్చిన, నేరుగా రైతులు లేదా ఇతరుల నుండి వచ్చిన ఫిర్యాదులను ఈ అధికారి విచారించి తీర్పు వెలువరుస్తారు. రెండు సంవత్సరాల వ్యవధిలో తీర్పులు ఇవ్వాలి. అప్పిలేట్ అధికారి ఇచ్చిన తీర్పు అంగీకారం కాకపోతే హైకోర్టుకు వెళ్ళాలి. జూనియర్, సీనియర్ సివిల్ కోర్టులకు, జిల్లా కోర్టులకు వెళ్ళకూడదు. సివిల్ కోర్టులు, జిల్లా కోర్టులు కలుగజేసుకోకూడదు. సన్న చిన్నకారు రైతాంగం హైకోర్టు దాకా వెళ్ళలేరు. వెళ్లినా భూ మాఫియా ముందు నిలువలేరు. రైతాంగానికి న్యాయం అందని ద్రాక్షపండే అవుతుంది. భారత రాజ్యాంగంలోని నాలుగు మూల స్తంభాలలో న్యాయస్థానం ఒకటి తమకు అన్యాయం జరిగినప్పుడు కోర్టును ఆశ్రయించడం ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కు సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉండే డివిజినల్, జిల్లా న్యాయస్థానాలకు వెళ్లకుండా ఆంక్షలు విధించడం రాజ్యాంగ విరుద్ధం.

### భూ ప్రాధికార సంస్థ

రాష్ట్ర స్థాయిలో ఐదుగురు సభ్యులతో భూప్రాధికార సంస్థ ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 630 జీవో ద్వారా భూ ప్రాధికార సంస్థను నియమించింది. సిసిఎల్ఎ ఛైర్మన్‌గాను, సర్వీస్ సెటిల్‌మెంట్ కమిషనర్‌ను ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ గాను, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ కమిషనర్, పంచాయతీరాజ్ కమిషనర్ సభ్యులుగా భూ ప్రాధికార సంస్థను ఏర్పరిచింది. ఈ సంస్థకు చట్టం రెండు కర్తవ్యాలను నిర్దేశించింది.

# వచ్చే మూడేండ్లలో ఆ వ్యాపారులు యూపీఐ పేమెంట్స్‌పై చార్జీ చెల్లించాల్సిందే.. ఎన్పీసీఐ చీఫ్ సంచలన వ్యాఖ్యలు..!



యూపీఐ లావాదేవీలకు చార్జీలపై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) సీఈఓ కం ఎండీ దిలీప్ అస్బె సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే మూడేండ్లలో పెద్ద వ్యాపారులు యూపీఐ లావాదేవీలపై సహేతుకమైన చార్జీలు చెల్లించాల్సి రావచ్చునని చెప్పారు. 'యూపీఐ లావాదేవీలపై దీర్ఘకాలిక కోణంలో పెద్ద వ్యాపారులు సహేతుకమైన చార్జీలు చెల్లించాలి. ఇది చిన్న వ్యాపారులకు కాదు పెద్ద వ్యాపారులకే. ఇది ఒకటి, రెండు, మూడు సంవత్సరాల్లో అమల్లోకి రావచ్చు' అని బాంబే చార్టర్డ్ అకౌంటెంట్స్ సొసైటీ (బీసీఏఎస్) సదస్సులో దిలీప్ ఆస్బె మాట్లాడుతూ చెప్పారు. ఎంత ఫీజు చెల్లించాలన్న వివరాలను ఆయన వెల్లడించలేదు.'ఇంకా 30-50 కోట్ల మంది యూపీఐ చెల్లింపుల్లో రావాలి. ప్రస్తుతం యూపీఐ లావాదేవీలు జరుపుతున్న వ్యాపారులతో పోలిస్తే రెండు లేదా మూడు రెట్లు పెరగాలి. సౌకర్యం గల వారు డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో పెట్టుబడులు పెట్టొచ్చు. డిజిటల్ చెల్లింపులు సురక్షితం, అవి ఇన్సెంటివ్ లు, క్యాష్ బ్యాక్ ఆఫర్లు అందిస్తాయి' అని దిలీప్ అస్బె చెప్పారు.

# ఎయిర్ ఇండియా, స్పైస్‌జెట్‌లకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు.. కారణమిదే..!

ఎయిర్ ఇండియా, స్పైస్‌జెట్‌లకు గురువారం డీజీసీఐ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పొగ మంచు వల్ల తక్కువ దృశ్య గోచరత ఉన్నప్పుడు సుశిక్షితులైన పైలట్లను నియమించనందుకు ఈ నోటీసులు జారీ చేసింది. గత నెల చివరిలో పొగ మంచు వల్ల తక్కువ దృశ్య గోచరత పరిస్థితులతో ఢిల్లీ విమానాశ్రయ పరిధిలో పలు విమానాలను పైలట్లు దారి మళ్లించారు. దట్టమైన పొగ మంచు వల్ల గత నెల 25-28 మధ్య వివిధ విమానయాన సంస్థలు దాదాపు 60 విమానాలను దారి మళ్లించడంతో ఢిల్లీ విమానాశ్రయ పరిధిలో విమాన సర్వీసుల నిర్వహణపై ప్రభావం చూపింది. గత నెల 25 నుంచి 28 వరకు అననుకూల వాతావరణం వల్ల 58 విమానాలను ఆరు గంటల పాటు దారి మళ్లించారని ఢిల్లీ విమానాశ్రయ వర్గాలు తెలిపాయి.

# ఇండిగో టికెట్‌పై వెయ్యి కట్




న్యూఢిల్లీ,

దేశీయ విమానయాన దిగ్గజ సంస్థ ఇండిగో.. టికెట్లపై ఇంధన చార్జీని ఎత్తివేస్తున్నట్టు గురువారం ప్రకటించింది. దీంతో ఆయా మార్గాల్లో ప్రయాణికులకు టికెట్ ధరలు రూ.1,000 వరకు తగ్గాయి. విమాన ఇంధన (జెట్ ఫ్యూయల్ లేదా ఏటీఎఫ్) ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో గత ఏడాది అక్టోబర్ 6 నుంచి దేశ, విదేశీ ప్రయాణాల టికెట్లపై ఇంధన చార్జీలను ఇండిగో తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ తరహా నిర్ణయం తీసుకున్న తొలి భారతీయ విమానయాన సంస్థ కూడా ఇండిగోనే. దూరాన్నిబట్టి ప్రయాణికుల దగ్గర రూ.300ల నుంచి రూ.1,000 వరకు ఈ ఫ్యూయల్ చార్జీని వసూలు చేశారు. ప్రయాణ దూరం 500 కిలోమీటర్లదాకా ఉంటే టికెట్‌పై ఇంధన చార్జీగా రూ.300 తీసుకున్న ఇండిగో.. ఆపై దూరాలకు రూ.400 నుంచి రూ.1,000 వరకు తీసుకున్నది. 3,500 కిలోమీటర్లు, ఆపై దూరానికి టికెట్‌పై అదనంగా రూ.1,000 వేసింది. అయితే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరలు ఇటీవల తగ్గుముఖం పట్టడంతో ఈ ఇంధన చార్జీలను తొలగిస్తున్నట్టు ఇండిగో స్పష్టం చేసింది. తమ ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని కూడా సంస్థ పేర్కొన్నది.కాగా, ఏటీఎఫ్ ధరలు పెరుగుతూ.. తగ్గుతూ ఉన్నాయని, దాంతో మార్పులకు అనుగుణంగా మా టికెట్ ధరలను సవరిస్తూ ఉంటామని కూడా ఇండిగో ఈ సందర్భంగా ఓ ప్రకటనలో చెప్పింది. ప్రతీ విమానయాన సంస్థ నిర్వహణ వ్యయంలో ఇంధన ఖర్చులే కీలకం. అయితే దేశీయంగా విమాన ప్రయాణికుల రద్దీ మళ్లీ పెరుగుతున్న వేళ టికెట్ ధరల పెంపుపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీంతో గత నెల కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ.. టికెట్ చార్జీలను పెంచే ముందు ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలని విమానయాన సంస్థలకు సూచించింది. ఈ నేపథ్యంలో ఏటీఎఫ్ ధరలు తగ్గడం వల్లే ఫ్యూయల్ చార్జీని ఎత్తివేస్తున్నామని ఇప్పుడు ఇండిగో చెప్తున్నా.. తాజా నిర్ణయం మాత్రం ప్రాధాన్యతను సంతరించుకున్నది.

# దిగొస్తున్న బంగారం ధర

## హైదరాబాద్‌లో తులం మరో రూ.440 తగ్గుదల

## రెండు రోజుల్లో రూ.710 క్షీణత

## వెండి రేటు రూ.2,000 పతనం

న్యూఢిల్లీ,


బంగారం ధరలు దిగొస్తున్నాయి. గతకొద్ది రోజులుగా దేశీయ మార్కెట్‌లో అక్కడక్కడే కదలాడుతున్న గోల్డ్ రేట్లు.. రెండు రోజులుగా తగ్గుముఖం పట్టాయి. గురువారం హైదరాబాద్‌లో తులం ధర రూ.440 పడిపోయింది. దీంతో 99.9 స్వచ్ఛత కలిగిన మేలిమి బంగారం 10 గ్రాములు రూ.63,380 వద్దకు వచ్చింది. బుధవారం కూడా రూ.270 క్షీణించగా, ఈ రెండు రోజుల్లో రూ.710 దిగజారినైట్టైంది. నగల తయారీకి వినియోగించే 22 క్యారెట్ పుత్తడి విలువ కూడా రూ.400 దిగి తులం రూ.58,100 పలికింది. రెండు రోజుల్లో రూ.650 తగ్గింది. అటు ఢిల్లీలోనూ రూ.420 పడిపోయి 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.63,550గా ఉన్నది.

### గ్లోబల్ మార్కెట్లలో..

అంతర్జాతీయ విపణిలో బలహీన సంకేతాల ప్రభావం.. దేశీయ మార్కెట్‌పైనా పడుతున్నదని ఇండస్ట్రీ నిపుణులు అంటున్నారు. 'ఓవర్ సీస్ మార్కెట్లలో బేరిష్ ట్రెండ్స్‌తోనూ భారతీయ మార్కెట్‌లో ధరలు దిగొస్తున్నాయి' అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లో కమాడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ అన్నారు. గ్లోబల్ మార్కెట్లలో ఔన్సు బంగారం 2,042 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నది. వడ్డీరేట్లను తగ్గించేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ యోచిస్తుండటంతో కోమెక్స్ గోల్డ్ రేట్లు రెండు వారాల కనిష్ఠానికి పడిపోయినట్టు గాంధీ చెప్పారు.

### వెండి ధరలూ డౌన్

వెండి ధరలూ తగ్గుతున్నాయి. కిలో వెండి ధర రూ.2,000 దిగింది. హైదరాబాద్‌లో రూ.78,000 వద్ద స్థిరపడింది. బుధవారం రూ.300 పడిపోగా, రెండు రోజుల్లో రూ. 2,300 క్షీణించింది. ఢిల్లీలోనూ రూ. 1,900 పతనమై రూ.76,900 వద్ద ముగిసింది.



# కొనసాగుతున్న జియో హవా




న్యూఢిల్లీ,

టెలికం దిగ్గజం రిలయన్స్ జియో మొబైల్ వినియోగదారులను ఆకట్టుకోవడంలో దూసుకుపోతున్నది. గతేడాది అక్టోబర్ నెలలోనూ కొత్తగా 31.59 లక్షల మంది జియో నెట్‌వర్క్‌ను ఎంచుకున్నారని టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. దీంతో జియో మొత్తం సబ్‌స్క్రైబర్ల సంఖ్య 45.23 కోట్లకు చేరుకున్నారు. అలాగే భారతీ ఎయిర్‌టెల్ 3.52 లక్షల మంది ఎంచుకోవడంతో కస్టమర్ల సంఖ్య 37.81 కోట్లకు చేరారు. కానీ, వొడాఫోన్ ఐడియాకు మాత్రం కస్టమర్లు షాకిస్తున్నారు. అక్టోబర్ నెలలోనూ ఈ నెట్‌వర్క్ నుంచి 20.44 లక్షల మంది వైదొలిగారు.

# చేతక్ నయా ఈ-స్కూటర్

## ధర రూ.1.15 లక్షలు


## సింగిల్ చార్జింగ్‌తో 127 కిలోమీటర్లు

పుణె,

ప్రముఖ వాహన సంస్థ బజాజ్ ఆటో..దేశీయ మార్కెట్‌కు నయా ఈ-స్కూటర్‌ను పరిచయం చేసింది. మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన చేతక్‌ను అప్‌గ్రేడ్ చేసి మళ్లీ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది. దేశీయంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ నయా స్కూటర్‌ను విడుదల చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. గతంలో విడుదల చేసిన స్కూటర్‌కు కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించిందని, ఇప్పటి వరకు లక్షకు పైగా యూనిట్లు అమ్ముడయ్యాయని పేర్కొంది. చేతక్ ప్రీమియం 2024, చేతక్ అర్బన్ 2024 పేర్లతో విడుదల చేసిన ఈ స్కూటర్ల ప్రారంభ ధర రూ.1,15,001గా నిర్ణయించింది.



# దేశంలో ట్రాఫిక్‌జామ్



దేశవ్యాప్తంగా భారీగా ట్రాఫిక్‌జామ్, పెట్రోల్ బంకుల్లో పెద్దపెద్ద లైన్ల మధ్య కొత్త సంవత్సరానికి ప్రజలు స్వాగతం పలికారు. హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన నగరాలన్నింటిలో ఈ పరిస్థితే కనిపించింది. ట్రాఫిక్‌జామ్ కారణంగా కొన్ని ప్రాంతాల్లో అత్యవసర సేవలకు అంతరాయం ఏర్పడింది. అంబులెన్స్‌లు నడిరోడ్డుపై నిలిచిపోయాయి. సంబంధిత దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. లారీ, ట్రక్కులు, ప్రైవేటు బస్సుల డ్రైవర్లు చేస్తున్న నిరసనే దీనికి ప్రధాన కారణం.దేశవ్యాప్తంగా రవాణా రంగం స్తంభించిపోయింది. సరుకు రవాణా చేసే లారీలు, ట్రక్కులు, ట్యాంకర్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పెట్రోల్ ట్యాంకర్ల డ్రైవర్లు కూడా నిరసన బాట పట్టడంతో ఇంధన కొరత తలెత్తుతుందనే భయంతో ప్రజలు బంకుల వద్ద బారులుతీరారు. ఒక్కసారిగా వందల మంది పోటెత్తడంతో అనేకచోట్ల నో స్టాక్ బోర్డులే దర్శనమిచ్చాయి. అయితే పెట్రోల్ ట్యాంకర్ల యజమానులు చివరకు సమ్మెను విరమిస్తున్నట్టు ప్రకటించడంతో కొంత ఊరట లభించింది. కానీ, రవాణా వాహనాల డ్రైవర్ల నిరసనలు కొనసాగుతుండటం గమనార్హం. వారి నిరసనలు ఇలాగే కొనసాగితే నిత్యావసరాల ధరలు కొండెక్కే ప్రమాదం ఉన్నది.

ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహితను ఇటీవల పార్లమెంట్ ఆమోదించిన విషయం విదితమే. ఇక్కడే ప్రస్తుత సమస్యకు బీజం పడింది. భారతీయ న్యాయ సంహితలోని హిట్ అండ్ రన్ చట్టంలో కేంద్ర ప్రభుత్వం చేసిన కొన్ని మార్పుచేర్పులు ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి. బ్రిటిష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్‌లో సమూల మార్పులు చేయాలని భావించిన మోదీ సర్కార్.. హిట్ అండ్ రన్ చట్టాన్ని సైతం మార్చింది. అనుకోని పరిస్థితుల్లో జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవరైనా మరణిస్తే వాహనచోదకుడికి పదేండ్ల వరకు కారాగార శిక్ష విధించాలని ఆ చట్టాన్ని సవరించింది. దీంతో పాటు పరిస్థితులను బట్టి జరిమానా కూడా విధించాలనే నిబంధన పెట్టింది. గతంలో ఈ శిక్షా కాలం రెండేండ్లు మాత్రమే.హిట్ అండ్ రన్ చట్టం విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకున్నదని భావిస్తున్న ట్రక్ డ్రైవర్లు నిరసనకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 31న పశ్చిమబెంగాల్‌లో జాతీయ రహదారులను దిగ్బంధం చేశారు. సుమారు రెండు గంటల పాటు ప్రధాన రహదారిపై టైర్లను కాల్చి నిరసన తెలిపారు. దీంతో భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. రెండో రోజైన సోమవారం నిరసనలు దేశమంతా వ్యాపించాయి. లారీలు, ట్రక్కులు, ప్రైవేటు బస్సుల డ్రైవర్లు తమ వాహనాలను రోడ్లపై అడ్డంగా నిలిపేయడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లు కూడా మొదట ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో దేశవ్యాప్తంగా ఇంధన కొరత ఏర్పడింది. పెట్రోల్ దొరకదనే ప్రచారం నేపథ్యంలో బంకులకు జనాలు పోటెత్తారు.ఈ విషయంలో పునరాలోచించాలని ట్రక్ డ్రైవర్లు కేంద్రాన్ని మొదట అభ్యర్థించారు. అయితే వారి అభ్యర్థనను కేంద్రం పట్టించుకోలేదు. దీంతో డ్రైవర్లు అకస్మాత్తుగా రోడ్లెక్కారు. కొన్నిచోట్ల ప్రభుత్వ బస్సు డ్రైవర్లు, క్యాబ్ తదితర వాహనాల డ్రైవర్లు కూడా నిరసనల్లో పాల్గొంటున్నట్టు తెలుస్తున్నది. ప్రధానంగా మధ్యప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో నిరసనలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. దక్షిణాదిలో డ్రైవర్లు నిరసనల్లో పాల్గొంటున్నప్పటికీ ఉత్తరాదితో పోలిస్తే తీవ్రత కాస్త తక్కువగానే ఉన్నది.దేశంలో అతిపెద్దదైన ట్రక్కర్ల సంస్థ ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ (ఏఐఎంటీసీ) సంయమనంతో ఉండాలని డ్రైవర్లను కోరినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. డ్రైవర్లు లేవనెత్తిన పలు అంశాలపై చర్చించేందుకు ప్రయత్నిస్తున్నట్టు ఆ సంస్థ చైర్మన్ బాల్ మల్కిత్‌సింగ్ విన్నవించారు. అయినప్పటికీ డ్రైవర్లు నిరసనకే మొగ్గుచూపడంతో రవాణా రంగం స్తంభించిపోయింది. ఇప్పటికే దేశంలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయి. తాజాగా ట్రక్ డ్రైవర్ల మెరుపు నిరసనలతో రవాణా వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. దీని ప్రభావం ఇప్పటికే ఇంధన లభ్యతపై పడింది. లారీలు, ట్రక్కులు అందుబాటులో లేకపోవడంతో సరుకుల రవాణా నిలిచిపోయింది. పెరిగిన ధరల కారణంగా ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశ ప్రజలపై తాజా పరిస్థితులు మరింతగా భారాన్ని మోపే అవకాశం లేకపోలేదు. ఇదే అదనుగా, దళారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచే పన్నాగాలకు తెరలేపవచ్చు. అటువంటి పరిస్థితులు తలెత్తకముందే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఈ సమస్యనుపరిష్కరించాల్సిన అవసరం ఉన్నది.

# పంటకు పెట్టుబడేది

**జిల్లా వ్యాప్తంగా 5.42 లక్షల మంది రైతులు.. రావాల్సినది రూ.624 కోట్లు**

**ఇప్పటి వరకు ఇచ్చింది 1.14 లక్షల మందికి రూ.26.94 కోట్లు మాత్రమే..**

**గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు రైతుల ఖాతాల్లో జమ**

యాసంగి సీజన్ రైతు బంధు సాయం కోసం రైతాంగం ఎదురు చూస్తున్నది. సీజన్ ఇప్పటికే ప్రారంభం కాగా కొత్త ప్రభుత్వం ఈ నెల 10 నుంచి పెట్టుబడి సాయం ఇవ్వడం షురూ చేసింది. కానీ.. అందరికీ డబ్బులు పడకపోవడంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. జిల్లాలో 5.42 లక్షల మంది రైతులకు రూ.624 కోట్ల పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం తొలి రోజే 1.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.43 కోట్లు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే రైతుల అందాయి.

**పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం..**

పంట పెట్టుబడి కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సీజన్‌లో ఎకరానికి 5 వేల రూపాయలు రైతులందరి ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ యాసంగి సీజన్‌కు కూడా రైతు బంధు ఇచ్చే ప్రయత్నం చేయగా, కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ నిలిపివేసింది. అయితే.. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దాన్ని అమలు చేయడంలేదు. పాత పద్ధతిలోనే ఎకరానికి రూ.5వేలు ఇస్తున్నది.ఈ నెల 3న కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు ఈ నెల 10నుంచి రైతు బంధు ఇస్తామని చెప్పి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రారంభించింది. కానీ.. జిల్లా వ్యాప్తంగా 5,42,406 మంది రైతులకు రూ.624,14,84,629 పెట్టుబడి సాయం ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1,14,542 మంది రైతులకు రూ.26,94,65,516 మాత్రమే జమ చేసింది.

# ఈ జలపాతంలో స్నానం చేస్తే చర్మవ్యాధులు పోతాయట.. ఎక్కడ ఉంది.. ఎలా వెళ్లాలి?

ఆకాశం నుండి దూకుతున్నట్లుండే జల తరంగాల హెూరు. మనసును పరవశింపచేసే ప్రకృతి అందాల జోరు. ఆధునిక ప్రపంచానికి సుదూరంగా, సహజత్వానికి చేరువగా ఉండి చూపరులను కళ్ళు చెదిరే తన్మయత్వానికి గురిచేసే అందాల జలపాతం హెూగెనక్కల్( దగ్గరకు వెళ్ళేవరకు ఆనవాలు కూడా కనిపించని ఈ జలపాతానికి కి.మీ. దూరంనుండే ఝుమ్మనే శబ్దం వినిపిస్తుంది. దగ్గరికీ వెళ్లాక మనల్ని మనమే మర్చిపోతాం. భారతీయ నయాగరా జలపాతంగా పిలిచే ఈ జలపాతం అందాలను వానాకాలంలో చూసిన వారెవ్వరైనా ఆనందంతో తడిసిముద్దయిపోతారు. ఈ వానకాలం తప్పకుండా సందర్శించాల్సిన అందాల విడిది హెూగెనక్కల్ వాటర్ పాల్స్ మీకోసం.హెుగెనక్కల్ జలపాతం కావేరీ నది ప్రాంతంలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడింది.. ఇది తమిళనాడురాష్ట్రం ధర్మపురి జిల్లాలో ఉంటుంది. బెంగళూరు నుండి 180 కిలోమీటర్లు, ధర్మపురి నుండి 46 కిలోమీటర్లు దూరం లో ఉంటుంది. కార్బొనటైట్ రాళ్ళు దక్షిణాసియాలో, ప్రపంచంలోనే పురాతనమైనవిగా భావిస్తారు. ఆకాశం నుండి దూకుతున్నట్లుండే జలపాతం.. అమితానందాన్నిచ్చే అనుభూతుల నిలయం. వానకాలంలో ఈ జలపాతం అందాలను చూడడానికి వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. జలపాతం నుండి జాలువారే నీరు రాళ్ళమీద పడినప్పుడు లేచిన నీటి తుంపర్లు పొగలాగా కనిపిస్తుంటుంది. కన్నడంలో హెుగె అనగా పొగ, కల్ అంటే రాయి కలిపి హెుగెనక్కల్ అంటే పొగలు చిమ్మే రాయి లేదా మంచు తుంపరల నుండి వచ్చే శబ్దం అని అర్థం.

## ఎన్నెన్నో జలపాతాలు

నిజానికి ఇక్కడ ఉన్నది ఒక జలపాతం కాదు. అనేక జలపాతాలు ఉన్నాయి. ఇవన్నీ 250 మీటర్ల ఎత్తు నుండి భూమి మీదకు దూకుతుంటాయి. వర్షపు నీరు కొండ వాలులో ప్రయాణించి హెూగెనక్కల్ దగ్గర నదిలో కలుస్తుంది. ఈ వాటర్ ఫాల్స్ నీరు కావేరి డ్యాం బ్యాక్ వాటర్. కర్ణాటకలోని బ్రహ్మగిరి కొండలలో తలకావేరి వద్ద జన్మించిన కావేరీ నది తూర్పు దిక్కుగా ప్రవహిస్తుంది. కొండ వాలులో ప్రవాహవేగం పెరిగి పిల్ల కాలువలతో కలిసి వడివడిగా ముందుకు సాగుతుంది. హెుగెనక్కల్ చేరేసరికి కావేరీ నది చాలా విశాలంగా తయారై కొండ చరియల మీదు గా కిందికి జారుతూ.. జలపాతాల సమూహాన్ని తయారుచేస్తుంది. ఇక్కడి రెండు కొండలు ఒకే కొండ రెండుగా మధ్యకు నిలువునా చీలినట్లు ఉంటుంది. ఆ చీలికలోనే ప్రవాహం. ఆ ప్రవాహంలో పడవ ప్రయా ణం సాహసమే. జలపాతంలోని నీరు దక్షిణంగా ప్రవహించి స్టాన్లీ జలాశయంలోకి చేరుతాయి. సుమారు 60 చ.మైళ్ల విస్తీర్ణంలో ఉన్న ఈ జలాశయంపై నిర్మించిన డ్యామ్ ద్వారా జల విద్యుత్తు ఉత్పత్తి అవుతున్నది. అలాగే పంట పొలాలకు సాగు నీరూ అందుతున్నది.

## ఔషధగుణాల నీరు

హెుగెనక్కల్ ఆరోగ్యపరంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నీటిలో స్నానం చేస్తే చర్మవ్యాధులు పోతాయంటారు. ఈ ప్రదేశం మసాజ్‌కు ప్రసిద్ధి. ఆయుర్వేద తైలాలతో చేసే మర్దనతో కీళ్లనొప్పులు, అనారోగ్య సమస్యలు తగ్గిపోతాయంటారు. వేలాదిమంది ఈ జలపాతం కింద జలకాలాడుతారు. దానికనుగుణంగా ఇక్కడ వంతెనలు ఏర్పాటు చేశారు. ఇక్కడి స్థానికులకు ఆయుర్వేద తైలాల తయారీ ఓ కుటీర పరిశ్రమ.

## చేపలు రుచి చూడాల్సిందే

హెుగెనక్కల్ ట్రిప్‌లో మర్చిపోకుండా రుచి చూడాల్సింది ఒకటుంది. నదిలో చేపలు పట్టి అక్కడే కాల్చి ఇస్తారు. ఇక్కడి అందాలను చూడడానికి వచ్చే వారిలో చాలామంది ఈ చేపల రుచిని ఆస్వాదిస్తారు. జలపాతం హెూరులో జలపుష్పాలను ఆరగిస్తుంటే.. ఆ రుచి మరెక్కడా లభించదనిపిస్తుంది. అరుదైన ప్రకృతి సోయగాలను సొంతం చేసుకున్న ఈ ప్రదేశంలో ఎంతసేపు ఉన్నా ఇంకా ఉండాలనే అనిపిస్తూ ఉంటుంది.

## అందాలను వీక్షిస్తూ

బెంగళూరు నుండి ఉదయం బయలు దేరి రాత్రికి తిరిగి బెంగళూరు చేరితే ట్రిప్ థ్రిల్‌గా ఉంటుంది. బెంగళూరులో బయలు దేరినప్పటి నుండి ఎంజాయ్‌మెంట్ మొదలైనట్లే. సిటీ దాటి గ్రామీణ ప్రాంతంలోకి దారి తీసినప్పటి నుండి ప్రకృతి సిద్ధమైన సహజ అందాలు ఒక్కొక్కటిగా కనువిందు చేస్తాయి. రోడ్డుకు రెండు వైపులా పచ్చటి మల్బరీ తోటలుంటాయి. ఇక్కడ పట్టుపురుగుల పెంపకం కేంద్రాలు ఎక్కువ. వెడల్పాటి ఆకులను సన్నగా కత్తిరించి పురుగులకు ఆహారంగా వేస్తుంటారు. తీసేవాళ్ళు హెుగెనక్కల్‌ను రొమాంటిక్ పాటలు తీయడానికి ఎన్నుకుంటారు.

## వానకాలంలో..

ఎండాకాలంలో, నీరు ఎక్కువగా లేని సమయంలో ఈ జలపాతంలో తెప్పలపై పయనిస్తారు. వానాకాలంలో నిపుణులైన మత్స్యకారుల సహాయంతో తెప్పల విహారం ఉంటుంది. అత్యంత సాహసంగా సాగే ఈ క్రీడలో వెదురు బద్దలతో తయారు చేసిన ఒక చిన్న బోటును ఉపయోగిస్తారు. హంపి సందర్శనకు వచ్చిన పర్యాటకులు నదిలో తెప్ప ప్రయాణం చేస్తారు. నదిలో తెప్పపై పయానిస్తూ.. హంపి శిథిలాలను చూడడం అద్భుతమైన అనుభూతి. అలల తాకిడి ఎక్కువగా ఉన్న చోట ఈ తెప్ప ప్రయాణం మరింత ఆనందం కలిగిస్తుంది.

## ఎలా వెళ్లాలి?

తమిళనాడు రాష్ట్రంలో ఉన్నా.. బెంగళూరు నుంచి ఇక్కడికి చేరుకోవడం సులభం. బెంగళూరు వరకు విమా నం, రైలు మార్గాల్లో చేరుకోవాలి. అక్కడి నుంచి రోడ్డు మార్గం 180 కి.మీ. ఈ ప్రాంతానికి 115 కి.మీ దూరం లో ఉన్న సేలం వరకు రైలు మార్గం ద్వారా వెళ్లి అక్కడి నుంచి టాక్సీలో, బస్సులో హెూగెనక్కల్ చేరుకోవచ్చు. బెంగళూరు నుండి 4గంటల్లో, చెన్నై నుంచి 6 గంటల్లో, సేలం నుంచి 2 గంటల్లో, ధర్మపురి నుంచి గంటలో చేరుకోవచ్చు. రోడ్డుకు రెండు వైపులా పచ్చటి తివాచీ పరిచినట్లుగా మల్బరీ తోటలు ఉంటాయి.



# పోరాటం మనకు కొత్త కాదు!

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయం అనూహ్యం, దిగ్భ్రాంతికరం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ శ్రేణులు, సామాన్య ప్రజలు కూడా తీవ్ర ఆవేదన చెందుతున్నారు.బీఆర్ఎస్ పరాజయం పాలైనప్పటికీ 39 స్థానాలతో బలమైన ప్రతిపక్షంగా అవతరించింది. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పరాజయం పాలు కావడమనేది జీర్ణించుకోలేని వాస్తవం. ఇప్పటికీ ప్రజలు కేసీఆర్ పట్ల అభిమానంతో ఉన్నారు. పోలింగ్‌కు ముందు ప్రముఖ జాతీయ మీడి యా జరిపిన సర్వేలో కూడా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండాలని అధిక శాతం మంది ప్రజలు కోరుకుంటున్నట్లు వెల్లడైంది. అయినా ప్రజలు బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయలేదనేది చర్చనీయాంశం. దీనిపై పార్టీలో అంతర్మథనం జరుగుతున్నది. ప్రజాతీర్పును విశ్లేషించి, అర్థం చేసుకునే శక్తి సామర్థ్యాలు ఇతరుల కన్నా కేసీఆర్‌కే ఎక్కువగా ఉన్నాయనేది వాస్తవం.కారణాలు ఏమైనప్పటికీ బీఆర్ఎస్ పరాజయం పాలైంది. రాజకీయాల్లో గెలుపోటములు సహజం. ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పు పరమోన్నతమైనది. చరిత్రలో ఎందరో మహామహులు ఓటమిపాలైన సందర్భాలున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధంలో మిత్ర రాజ్యాలను విజయం వైపు నడిపించి, ఫాసిస్టులను మట్టి కరిపించిన ఘనత చర్చిల్‌కు దక్కుతుంది. కానీ, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో బ్రిటన్ ప్రజలు కన్జర్వేటివ్ పార్టీని ఓడించారు. 83 శాతం ప్రజలు చర్చిల్




అంటే అపారమైన అభిమానం ఉన్నదని వెల్లడించారు. ఆయన పట్ల గౌరవం ఏ మాత్రం చెదిరిపోలేదు.

కానీ, ఎన్నికల్లో మాత్రం కన్జర్వేటివ్ పార్టీని దించి లేబర్ పార్టీకి పట్టం గట్టారు. లేబర్ పార్టీకి 18 శాతం ఆధిక్యం లభించింది. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామంటూ మరికొన్ని పథకాలతో లేబర్ పార్టీ వెల్లడించిన ప్రణాళిక ప్రజలను ఆకట్టుకున్నది. అమెరికాకు చెందిన ప్రముఖ సంపాదకుడు 1940లో వెలువరించిన వార్తా కథనంలో%ొా% 'నేను ఎక్కడికి వెళ్లినా ప్రజలు చర్చిల్ శక్తిని, సాహసాన్ని ప్రశంసించారు. ఆయన లేకుండా బ్రిటన్ ఏమవుతుందో అనుకున్నారు. ఆయన పట్ల అపారమైన గౌరవం ఉంది.' అని పేర్కొన్నారు. ప్రజలు ఓటు వేయడానికి అనేక కారణాలుంటాయి. వాటిపై అధ్యయనం చేయవలసి ఉంటుంది.1977 ఎన్నికల్లో ఇందిరాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పరాజయం పాలైంది. ఇందిరాగాంధీ స్వయంగా రాయబరేలీలో పరాజయం పొందడం ఆశ్చర్యకరం. ఆమెపై రాజ్‌నారాయణ్ గెలువడం అనూహ్యం. కానీ, ఎమర్జెన్సీ విధింపు తర్వాత పరిస్థితుల్లో జరిగిన ఎన్నికల్లో ఇందిరాగాంధీకి పరాజయం ఎదురైనప్పటికీ, దేశానికి ఆమె నాయకత్వం అవసరమనడంలో ప్రజల్లో ఏ మాత్రం సందేహం లేదు. అనతికాలంలోనే ఆమెకు భారీ మెజారిటీ కట్టబెట్టి ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌కు తగినన్ని సీట్లు రాకపోవడానికి అనేక కారణాలు పనిచేసి ఉంటాయి. ప్రధానమైనది, ప్రచారరంగంలో కాంగ్రెస్ పైచేయి సాధించడం. రెండవది కేసీఆర్ పట్ల ఉన్నంత అభిమానం ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పట్ల ఉండకపోవడం. అలాగని ఎమ్మెల్యేలను తప్పుబట్టలేం. కొన్ని స్థానాలలో ఇతర కారణాలు పనిచేశాయి. వీటిపై ఇంకా అధ్యయనం సాగిస్తే కానీ వాస్తవాలు బయటకు రావు.బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం ఓటమికి అధైర్య పడవద్దు. పోరాటాలు మనకు కొత్త కాదు. ఉద్యమకాలంలో ఉమ్మడి రాష్ట్రంలో పరాయి పాలకులతో ఎదురొడ్డి పోరాడాం. అనేక అణచివేతలను ఎదుర్కొన్న చరిత్ర మనది. మనం అనేక త్యాగాలు చేసిన మాట నిజం. ఆనాడు ఎంత ధైర్యంతో పోరాడామో ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. ఈ ఒక్కసారి ప్రజలు ఓటు వేయకపోయినా కేసీఆర్ పట్ల ప్రజలకు అపారమైన అభిమానం ఉన్నది. ఆయన నాయకత్వం లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేరు. ఇప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేది కేసీఆర్ మాత్రమే అని ప్రజలు భావిస్తున్నారు.ఒకవైపు పోతిరెడ్డిపాడు దగ్గర ఏపీ ప్రభుత్వం అహోరాత్రులు నీటి చౌర్యానికి శాశ్వత ఏర్పాట్లు చేసుకుంటున్నది. అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నది. మరోవైపు నాగార్జునసాగర్ ఎడమ కాలువను ఏపీ ఆక్రమించుకుంటున్నది. ఇప్పటికీ దానిని తొలగించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడం లేదు. కేసీఆర్ అధికారంలో ఉన్నంతకాలం ఈ వైపు కన్నెత్తి చూడటానికి భయపడిన పొరుగు రాష్ట్రం ఇప్పుడు మన వైపు చొచ్చుకువస్తున్నది. దీన్ని ప్రజలు గమనిస్తున్నారు. కేసీఆర్ ఎంతో శ్రమకోర్చి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును కూడా నిలబెట్టుకునే సూచనలు కనిపించడం లేదు. రాష్ట్ర భవిష్యత్తు ఆగమ్యగోచరంగా ఉన్నది. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడటం కేసీఆర్‌కు మాత్రమే సాధ్యం. కేసీఆర్‌కు అండగా నిలబడటం ద్వారానే తెలంగాణను కాపాడుకోగలమని ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు గ్రహించాలి.రాష్ట్రం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని గ్రహించినప్పుడు, బీఆర్ఎస్ శ్రేణులకు తమ కర్తవ్యం ఏమిటో తెలుస్తుంది. కర్తవ్య పాలనలో నిమగ్నమైనప్పుడు, నైరాశ్యం ఉండదు. అందువల్ల ఉద్యమ చైతన్యంతో తెలంగాణ సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు కృషిచేయాలి. అధైర్యపడవద్దు. మన నాయకుడు కేసీఆర్‌కు అండగా ఉండి ముందుకు నడవాలి.

# మూడింతలు 'అణు'సరణీయమా?

ప్రపంచవ్యాప్తంగా విద్యుత్తు కొరతకు చెక్ పెట్టేందుకు పలు దేశాలు నడుం బిగించాయి. అతి చౌకగా లభించే అణు విద్యుత్తు సామర్థ్యాన్ని మూడింతలు పెంచాలని ఆయా దేశాలు నిర్ణయించాయి. దుబాయి వేదికగా జరిగిన 28వ ఐక్యరాజ్య సమితి క్లైమేట్ చేంజ్ కాన్ఫరెన్స్ (సీవోపీ 28వ సదస్సు)లో ఈ మేరకు 20కి పైగా దేశాలు ప్రతిజ్ఞ చేశాయి.ఐరోపా, ఉత్తర అమెరికాకు చెందిన పలు దేశాలు 2050 నాటికి తమ అణు విద్యుత్తు సామర్థ్యాన్ని



భారీగా పెంచుకునేందుకు సమాయత్తం అవుతున్నాయి. రానున్న 25 ఏండ్లలో ప్రపంచ విద్యుత్తు అవసరాలలో ప్రస్తుతం 10 శాతంగా ఉన్న అణు విద్యుత్తును భారీగా పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్, ఘనా, దక్షిణ కొరియా, స్వీడన్, యూఏఈ తదితర దేశాలు ఈ మేరకు అంగీకారం తెలిపాయి.

పారిస్ ఒప్పందం ప్రకారం ప్రపంచ సగటు ఉష్ణోగ్రతను 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయడానికి అవసరమైన మార్గాలను అనుసరించేందుకు సీవోపీ 28వ సదస్సు దోహదం చేసింది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 12 వరకు జరిగిన ఈ సదస్సుకు వివిధ దేశాలకు చెందిన సుమారు 70 వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు. కర్బన ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతో పలు ఒప్పందాలు జరిగాయి. అయితే పారిస్ ఒప్పం దం దిశగా అడుగులు పడటం లేదని సీవోపీ 28వ సదస్సు అధ్యక్షుడు సుల్తాన్ అల్ జబేర్ విచారం వ్యక్తం చేయడం గమనార్హం.అణు విద్యుత్తు శక్తి లేకుండా కర్బన ఉద్గారాలను నెట్ జీరోకు తీసుకురావాలన్న లక్ష్యాన్ని చేరుకోలేమని భావిస్తున్న ఐరోపా, ఉత్తర అమెరికా దేశాలు పలు లక్ష్యాలను నిర్దేశించుకున్నాయి. ప్రస్తుతం ఉన్న అణు రియాక్టర్ల జీవితకాలాన్ని 80 ఏండ్లకు పెంచడం అందులో ఒకటి. దీంతో పాటు కొత్తగా పెద్ద రియాక్టర్లు, అడ్వాన్స్‌డ్ స్మాల్ మాడ్యూలర్ రియాక్టర్లను నిర్మించాలని నిర్ణయించాయి.అయితే ఆయా దేశాలు అనుకున్న లక్ష్యాన్నిచేరుకోవడం అంత సులువు కాదు. అణు విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణానికి పర్యావరణ అనుమతులు తప్పనిసరి. అదే సమయంలో ఆర్థిక వనరులు సమకూర్చడం కూడా ఆయా దేశాలకు తలకు మించిన భారమే. అణు శక్తి చౌకగా లభిస్తున్నప్పటికీ అణు విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణం ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. వీటి నిర్మాణం కూడా అనుకున్నంత వేగంగా సాగకపోవడం మరో ప్రతికూలత.పునరుత్పాదక ఇంధన వనరులైన పవన, సౌర విద్యుత్తు నిరంతరం మనకు కరెంటును అందించలేవు. అణు విద్యుత్తు వాటికి ప్రత్యామ్నాయమని న్యూక్లియర్ పవర్ మద్దతుదారులు వాదిస్తున్నారు. అయితే పర్యావరణవేత్తలు వారి వాదనను కొట్టిపారేస్తున్నారు. అణు విద్యుత్తు కంటే పవన, సౌర విద్యుత్తు ఎంతో చౌకగా లభిస్తున్నదని, అదే సమయంలో పర్యావరణానికి ఎటువంటి హాని చేయవని వారు చెప్తున్నారు. ఒకవేళ అణు ధార్మిక పదార్థాలు లీక్ అయితే భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. 2011లో జరిగిన పుకుషిమా ఘటనను వారు గుర్తు చేస్తున్నారు. పర్యావరణవేత్తల ఆందోళనను కొట్టిపారేయలేం. అనుకోని ఘటన జరిగితే భారీ నష్టం సంభవించే ప్రమాదం ఉన్నది. కానీ, రేడియో ధార్మిక పదార్థాల నిర్వహణపై కూడా ప్రస్తుత సదస్సులో చర్చించడం హర్షించదగిన విషయం.అమెరికా విద్యుత్తు అవసరాలలో 18 శాతం అణు శక్తి తీరుస్తున్నది. అమెరికా సహా అనేక ఐరోపా దేశాలు అణు విద్యుత్తు వైపు అడుగులు వేస్తున్నాయి. ఆయిల్, గ్యాస్ తదితర అవసరాల కోసం ఐరోపా దేశాలు రష్యాపై అతిగా ఆధారపడుతున్నాయి. ఇంధనం కోసం భారీగా ఖర్చు పెట్టాల్సి వస్తున్నది. దీంతో ఈ రంగంపై ఎక్కువ పెట్టుబడులు అవసరం అవుతున్నాయి. దీన్ని అధిగమించేందుకు రష్యాపై ఆధారపడకుండా ఉండేందుకు గానూ ఐరోపా దేశాలు అణు విద్యుత్తు దిశగా అడుగులు వేస్తున్నట్టు తెలుస్తున్నది. అయితే ఈ అంశంలో ఫ్రాన్స్ అందరికంటే కాస్త ముందున్నది.ఆరు న్యూక్లియర్ రియాక్టర్లను నిర్మించాలని గతేడాది నిర్ణయించుకున్న ఫ్రాన్స్ వాటికి తోడుమరో ఎనిమిది రియాక్టర్లను నిర్మించాలని చూస్తుండటం ఈ రంగంలో ఆ దేశ దూకుడుకు నిదర్శనం. దేశ విద్యుత్తు అవసరాలలో ఫ్రాన్స్ సుమారు 70 శాతం అణు విద్యుత్తు ద్వారానే పొందుతున్నది. ఆ దేశ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ ఈ విషయంలో కాస్త దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అణు విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణం కోసం ఆయన పెద్ద మొత్తంలో ఆర్థిక వనరులను సమకూరుస్తున్నారు.మన భారతదేశం కూడా అణు విద్యుత్తు శక్తి దిశగా వడివడిగా అడుగులు వేస్తుండటం ముదావహం. దేశంలోని ఏడు న్యూక్లియర్ ప్లాంట్లలో 22 రియాక్టర్లు ఉన్నాయి. ఏటా అవి 6,780 మెగావాట్ల అణు విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నాయి. 2031 నాటికి ప్రస్తుతం ఉన్న సామర్థ్యాన్ని మూడింతలు పెంచి, 22,480 మెగావాట్లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఇదిలా ఉంటే వీటి నిర్మాణానికి కావాల్సిన నిధులను సమకూర్చుకోవడమే దేశం ముందున్న అసలు సమస్య.

# 'దళితబంధు' వెలుగు నీడలు..!

ఏడు దశాబ్దాల తర్వాత కూడా వివిధ వర్గాల నుంచి రిజర్వేషన్లపై డిమాండ్లు వినిపించడమంటే రిజర్వేషన్ల వల్ల ఆశించిన ప్రయోజనం సిద్ధించనట్టే. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తొలుత పదేండ్ల పాటు రిజర్వేషన్లు అమలుచేస్తే సమాజంలో అంతరాలు తగ్గిపోతాయని భావించారు. ఏడు దశాబ్దాల తర్వాత సగర్వంగా ఈడబ్ల్యూఎస్ అంటూ ఇతర వర్గాలకు కూడా రిజర్వేషన్ల అమలును సగర్వంగా ప్రకటించుకుంటున్నామంటే మనం వెనక్కు వెళ్తున్నామా? ముందుకు వెళ్తున్నామా? అనే అనుమానం కలుగుతున్నది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చినరోజు, ఆ తర్వాత చాలామంది మిత్రులతో జరిగిన సంభాషణలో 'దళితబంధు' ప్రస్తావన వచ్చింది. ఒక రాజకీయ పక్షం ఓటమికి, గెలుపునకు అనేక కారణాలుంటాయి. అనేక అంశాల ఆధారంగా ఓటరు నిర్ణయం తీసుకుంటారు. ఈ కారణం వల్లనే ఓటమి, ఈ కారణం వల్లనే గెలుపు అని ఎవరికి వారు విశ్లేషణ చేయడం సహజం. అయితే ఓటరు కేవలం తనకు నచ్చిన పార్టీకి ఓటు వేస్తాడు తప్ప, బ్యాలెట్ బాక్స్‌లో ఓటరు ఈ కారణం వల్ల ఒక పార్టీని గెలిపించాడు, ఒక పార్టీని ఓడించినాడనే కారణాలు ఉండవు. ఫలితాల తర్వాత ఎవరి విశ్లేషణ వారిది.

'దళితబంధు' మీద ఆసక్తితో చాలామంది నుంచి ఈ పథకం గురించి అభిప్రాయాలు విన్నాను. పదేండ్లలో సమాజంలో మార్పు వస్తుందని అంబేద్కర్ ఆశిస్తే, 70 ఏండ్ల తర్వాత కూడా రిజర్వేషన్ల అవసరం ఉన్నదంటే ఆశించిన స్థాయిలో మార్పు రాలేదు. మార్పు అసలే రాలేదని చెప్పలేం కానీ, ఆశించిన స్థాయిలో అంతరాలు తగ్గిపోలేదు. ముస్లింల స్థితిగతులపై కమిషన్ ఏర్పాటు చేసినట్టు షెడ్యూల్డ్ కులాలపై కూడా అధ్యయనం చేసేందుకు కమిషన్‌ను నియమిస్తే దేశవ్యాప్తంగా వారి స్థితిగతులు ఎలా ఉన్నాయో తెలుస్తుంది.దేశమంతా అధ్యయనం సంగతి ఎలా ఉన్నా కొన్ని గ్రామాలకు వెళ్లి చూస్తే తెలుస్తుంది. కొంతమందికి ప్రభుత్వ ఉద్యోగాలు లభించి వారి కుటుంబ స్థితిగతులు మారాయి. కానీ, ఎక్కువ మంది గ్రామీణుల స్థితి సగటు కన్నా తక్కువగానే ఉన్నది. షెడ్యూల్డ్ కులాలలో రిజర్వేషన్ల వల్ల ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదనే భావనతో కేసీఆర్ ప్రభుత్వం దళితబంధు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఉద్దేశం మంచిది. ఏ ప్రభుత్వం అయినా ప్రజలకు మేలు చేయడం ద్వారా వారి మద్దతుతో తిరిగి అధికారంలోకి రావాలని కోరుకుంటుంది. ఇందిరాగాంధీ కాలం నుంచి నేటివరకు ఏ పథకం లక్ష్యమైనా ఆ వర్గానికి మేలు చేయడంతోపాటు, ఆ మేలు వల్ల తమ పార్టీకి ప్రయోజనం కలగాలని కోరుకుంటారు. కానీ ఒక పథకం ప్రారంభించి, నిధులు వెచ్చించి భారీ వ్యతిరేకత కొనితెచ్చుకున్న పథకం దళితబంధు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఈ పథకం గురించి చాలామందితో మాట్లాడినప్పుడు కలిగిన అభిప్రాయం.రాజకీయ నాయకులు, మేధావులు ఎవరైనా మైకుల ముందు దళితుల పట్ల చూపించేంత ప్రేమ వాస్తవంలో ఉండదు. పైగా వ్యతిరేకత ఉంటుంది. అందరూ అని చెప్పలేం కానీ, చాలామంది పైకి వ్యక్తం చేయరు కానీ వ్యతిరేకత ఉంటుంది. దళితులందరూ చదువుకొని ఉద్యోగాలు చేయలేరు. చదువుకున్నవారైతే ఉద్యోగాలు పొందేందుకు రిజర్వేషన్లు ఉపయోగపడొచ్చు. కానీ, వీరి సంఖ్య కన్నా గ్రామాల్లో, పట్టణాల్లో ఏదో ఒక పని చేసుకొని జీవించేవారే ఎక్కువ. కులం పేరుతో వీరు గతంలో వివక్షకు గురైనా వీరికేం రిజర్వేషన్ల ఫలాలుండవు. ఇలాంటి వారు కూడా అభివృద్ధి చెందేందుకు కేసీఆర్ ప్రభుత్వం 'దళిత బంధు' పథకాన్ని తీసుకువచ్చింది. పథకం ఉద్దేశం మంచిదే. దీనిద్వారా ఆ వర్గాలు ప్రయోజనం పొందడంతో పాటు తమ పార్టీకి కూడా ప్రయోజనం కలుగుతుందని ఆశించింది. కానీ, ఆచరణకు వచ్చేసరికి వ్యతిరేక ఫలితాలను ఇచ్చింది 'దళితబంధు' పథకం.నిజానికి ఇదిప్పుడే బయటపడ్డ విషయమేమీ కాదు. హుజురాబాద్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోయి, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలిచినప్పుడే ఈ విషయం బయటపడింది. 'దళితబంధు' అమలుచేసిన గ్రామాల్లో కూడా బీజేపీకి మెజారిటీ వచ్చిందని అప్పుడు వార్తలు కూడా వచ్చాయి. ఉప ఎన్నికల ఫలితాలు చూసిన తర్వాత, దళితబంధు వ్యతిరేక ప్రభావం చూపుతుందని గ్రహించి ఈ పథకం అమలును నిలిపివేస్తారనిపించింది. నిలిపివేస్తే రాజకీయంగా ప్రయోజనం కలిగేదేమో. కానీ, మరింత ఉధృతంగా అమలుచేశారు. ఇందిరాగాంధీ హయాం నుంచి షెడ్యూల్డ్ కులాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేవి. ఇతర పార్టీలు అన్నీ కూడా కాంగ్రెస్ నుంచి ఆ వర్గాలను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి తమ తమ స్థాయిలో తీవ్రంగా ప్రయత్నించాయి. షెడ్యూల్డ్ కులాల్లోని రెండు కులాలను రెండుగా విభజించి ఒక కులాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ఎన్టీఆర్ హయాం నుంచి ప్రయత్నాలు జరిగాయి. మాలలు కాంగ్రెస్ వైపు ఉన్నారని ఎన్టీఆర్ మాదిగ వర్గాన్ని తమ పార్టీ వైపు వచ్చేట్టు చేశారు. తర్వాత చంద్రబాబు రిజర్వేషన్ల వర్గీకరణ అమలుచేసి మాదిగలను తమ పార్టీకి అనుకూలంగా మార్చుకున్నారు. సుప్రీంకోర్టు కొట్టివేయడంతో వర్గీకరణ మళ్లీ మొదటికొచ్చింది. ఎం.వెంకయ్యనాయుడు శాసనసభ్యునిగా ఉన్నకాలం నుంచి బీజేపీ వర్గీకరణకు మద్దతుగా నిలిచింది. ఏకంగా మందకృష్ణ నాయకత్వంలో వర్గీకరణ కోసం ఉద్యమిస్తామని ప్రధాని మోదీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బహిరంగసభలోనే ప్రకటించారు. తెలంగాణలో వీరిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని బీజేపీ ప్రయత్నం.'దళితబంధు' ద్వారా షెడ్యూల్డ్ కులాల్లో అందరి మద్దతు పొందుతామని బీఆర్ఎస్ ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. కానీ, ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాన్ని పొందింది. మహానగరంలో పక్కింటివారి పేరు తెలియదు. అపార్ట్‌మెంట్‌లో ఒకరి గురించి ఇంకొకరికి తెలియదు. ఎవరి జీవితం వారిది. పక్కింటి వ్యక్తి కోటి సంపాదించినా ఐతే నాకేంటి అనుకుంటాం. కానీ, గ్రామాల్లో పరిస్థితి అలా ఉండదు. అప్పటివరకు పేదరికంలో బతికిన కుటుంబానికి ఒక్కసారిగా 'దళితబంధు' కింద 10 లక్షలు వస్తే తేలిగ్గా తీసుకోరు.ఓ గ్రామంలో ఉదాహరణకు వెయ్యి కుటుంబాలున్నాయనుకుంటే.. ఐదు కుటుంబాలకు 'దళిత బంధు' ఇస్తే మిగిలినవారిలో వ్యతిరేక ప్రభావం చూపుతుంది. పోనీ గ్రామంలో ఉన్న దళిత కుటుంబాలన్నీ సానుకూలంగా స్పందిస్తాయా? అంటే ఫలితాలు చూస్తే అలా కనిపించడం లేదు. వారికే ఇచ్చారని మిగిలిన కులాల్లో వ్యతిరేకత. ఐదు కుటుంబాలకే ఇచ్చారని షెడ్యూల్డ్ కులాల్లోని ఇతర కుటుంబాల్లో వ్యతిరేకత.మరోవైపు 'దళితబంధును తమవారికే కేటాయించుకున్నారని, అవినీతికి పాల్పడ్డార'నే ఆరోపణలు బలంగా వినిపించాయి. ఫలితాలు వచ్చినరోజు%ొా% 'మాకేమో జీతాలు ఆలస్యంగా ఇస్తూ బంధులు అంటూ డబ్బులు పంచిపెట్టారు, వ్యతిరేకంగా ఓటు వేయకుండా ఎందుకుంటాం' అంటూ ప్రభుత్వ ఉద్యోగులు మార్నింగ్ వాక్‌లో కామెంట్. మొత్తం మీద భారీ ఎత్తున నిధులు కేటాయించి వ్యతిరేకత కొనితెచ్చుకున్నారు. ఎవరికీ ఇవ్వకపోయినా ఏమీ కాదు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# ఆ సన్నివేశాలు తొలగించినా.. ప్రభావం మారదు..



టాలీవుడ్ హీరో వెంకటేశ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం సైంధవ్. హిట్ ఫేం శైలేష్ కొలను దర్శకత్వంలో వెంకటేశ్ 75వ సినిమాగా యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతోంది. సైంధవ్ 2024 జనవరి 13న సంక్రాంతి కానుకగా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. సైంధవ్ గురించి శైలేష్ కొలను రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. సినిమాలో హింస గురించి మాట్లాడుతూ.. అవును.. సైంధవ్‌లో హింసాత్మక దృశ్యాలు ఉన్నాయి. కానీ మీరు హింసాత్మక సన్నివేశాలు తొలగించినా.. దాని ప్రభావం మాత్రం కొద్దిగా కూడా మారదు. హిట్ 2లో కూడా కేవలం క్లైమాక్స్‌లో హింస ఉంటుంది. సెన్సార్ బోర్డు కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని అడిగినా, నేను పట్టించుకోను.



# వేణు యెల్దండి- నాని కాంబో సినిమాపై క్రేజీ ట్రాక్.. నిజమెంత..?

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని ఇటీవలే హాయ్ నాన్న సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. డిసెంబర్ 7న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ శద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. ప్రస్తుతం వివేక్ ఆత్రేయ డైరెక్షన్‌లో సరిపోదా శనివారం సినిమాల్లో నటిస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది. ఇదిలా ఉంటే రీసెంట్‌గా సెషన్‌లో పాల్గొన్న నానిని అప్‌కమింగ్ డైరెక్టర్లలో మీరెవరితో పనిచేయాలనుకుంటున్నారని ఓ నెటిజన్ అడిగాడని తెలిసిందే. దీనికి నాని స్పందిస్తూ.. బలగం సినిమాతో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న కమెడియన్ కమ్ డైరెక్టర్ వేణు యెల్దండితో సినిమా చేయాలనుకుంటున్నట్టు చెప్పాడు. తాజాగా ఈ క్రేజీ కాంబోపై ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. నానికి వేణు యెల్దండి కథ వినిపించాడట. కథ నచ్చినట్టు చెప్పిన నాని కొన్ని మార్పుచేర్పులు చేసి.. ఫైనల్ అవుట్‌పుట్‌తో రావాలని సూచించినట్టు ఇన్‌సైడ్ టాక్. వేణు కూడా త్వరలోనే పూర్తి స్థాయి కథాంశంతో నానిని మరోసారి సంప్రదించాలని చూస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది.



# నన్ను నేను తెలుసుకున్నా

ఎన్టీఆర్ 'దేవర' చిత్రం ద్వారా దక్షిణాదిలో అరంగేట్రం చేస్తున్నది అందాల భామ జాన్వీకపూర్. బాలీవుడ్‌లో ఆమెకు విజయాల శాతం తక్కువే అయినా కథాంశాల ఎంపికలో వైవిధ్యానికి ప్రాధాన్యతనిస్తుందనే పేరుంది. ఐదేళ్ల కెరీర్‌లో నటిగా ప్రతి సినిమాకు పరిణితి సాధించింది. ఇటీవల తన సోదరి ఖుషీకపూర్‌తో కలిసి 'కాఫీ విత్ కరణ్'షోలో పాల్గొంది జాన్వీకపూర్. ఈ సందర్భంగా తన తొలి తెలుగు చిత్రం 'దేవర'ను ప్రశంసలతో ముంచెత్తింది. ఈ సినిమా ద్వారా నటిగా తన అసలైన ప్రతిభ ఏమిటో తెలుసుకున్నానని చెప్పింది. ఆమె మాట్లాడుతూ 'ఇప్పటివరకు నేను చేసిన సినిమాలతో పోల్చితే 'దేవర' చాలా ప్రత్యేకం. సెట్స్‌లో అడుగుపెట్టిన దగ్గరి నుంచి ప్రతీ రోజు ఓ కొత్త విషయాన్ని నేర్చుకుంటున్నా. నటిగా నా నిజమైన సామర్థ్యం ఏమిటో ఈ సినిమా ద్వారా తెలిసింది. మొత్తంగా చెప్పాలంటే ఈ సినిమాతో ఓ నటిగా, వ్యక్తిత్వపరంగా నన్ను నేను కొత్తగా తెలుసుకున్నా' అని చెప్పింది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'దేవర' ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటున్నది. తొలిభాగం ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది.

# అమీర్‌ఖాన్ కూతురు వివాహం

బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ అమీర్‌ఖాన్-రీనాదత్తాల కుమార్తె ఐరాఖాన్ గురువారం వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. బంధువులు, స్నేహితుల సమక్షంలో ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన తన ప్రియుడు నుపుర్ శిఖరేను ఆమె పెండ్లి చేసుకున్నారు. ముంబయిలోని ఓ హెూటల్ ఈ శుభకార్యానికి వేదికయ్యింది. ఈ జంట రిజిస్టర్ మ్యారేజ్‌తో ఒక్కటయ్యారు. అమీర్‌ఖాన్, తన మాజీ భార్యలు రీనాదత్తా, కిరణ్‌రావుతో పాటు ముఖేశ్-నీతా అంబానీ దంపతులు తదితరులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. అమీర్‌ఖాన్-రీనాదత్తాల కుమార్తెగా ఐరాఖాన్ సినీ ప్రియులకు సుపరిచితమే.





# జ్ఞానేశ్వరి కాండ్రేగుల అందాలు అదరహో..

# రహదారి విస్తరణ పనుల్లో నిర్లక్ష్యానికి నిలువుటద్దం ఈ ప్రమాదమే..!

- సూచిక బోర్డ్ లేక తప్పిన పెను ప్రమాదం
- రోడ్డు విస్తరణ పనుల కోసం ఏర్పాటుచేసిన గుంతలో పడిన కారు
- గతంలో బస్సుకు కూడా తృటిలో తప్పిన ప్రమాదం
- కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు



**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో నత్త నత్త నడకన కొనసాగుతున్న రహదారి విస్తరణ పనులలో కలవాటు నిర్మాణాల వద్ద, విస్తరణలో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా తవ్విన గుంతల వద్ద చోట సూచిక బోర్డ్ లు, హెచ్చరిక బోర్డ్ లు ఎర్పాటు చేయకుండా కాంట్రాక్టర్ పనులు చెప్పట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సూచిక బోర్డ్ లేక పోవటంతో కారు కర్ల్వర్ట్ నిర్మాణం కోసం తవ్విన గుంతలో గురువారం రాత్రి పడిపోయింది. కారు వేగం తక్కువ ఉండడంతో ప్రాణ నష్టం సంభవించలేదు. పెను ప్రమాదం తప్పింది. ఇష్టానుసారంగా కల్వర్టు తవ్వకాలు జరుగతున్నయని ప్రజలు వాపోతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## నెక్సాస్ హైదరాబాద్ మాల్‌లో మకర సంక్రాంతి సంబరాలు





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

శీతాకాలానికి ముగింపు పలుకుతూ, మకర సంక్రాంతి వచ్చేసింది- ఎక్కువ రోజులు మరియు కొత్త వ్యవసాయ సీజన్ ప్రారంభం. పండుగ సీజన్ పాల్గొనడాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ పండుగ యొక్క అత్యంత ప్రతిష్టాత్మకమైన సంప్రదాయాలలో. ఈ సంప్రదాయాలను ఉత్సాహభరితమైన రంగులతో సుసంపన్నం చేసేందుకు, నెక్సస్ హైదరాబాద్ మాల్ రంగోలి పోటీని నిర్వహిస్తోంది మరియు పిల్లలకు గాలిపటాలు పంపిణీ చేస్తోందని నిర్వాహకులు తెలిపారు. రంగోలి, ఒక శక్తివంతమైన మరియు కళాత్మక వ్యక్తీకరణ, శ్రేయస్సును సూచిస్తుంది, అయితే పతంగులను ఎగురవేయడం పురాతన సంప్రదాయం ఉత్సవాలకు ఆనందాన్ని ఇస్తుంది. రంగోలి పోటీ పోషకులకు వారి సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఒక వేదికను అందిస్తుంది మరియు వేడుకలో కుటుంబ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ పిల్లలకు కాంప్లిమెంటరీ గాలిపటాలు పంపిణీ చేయబడతాయన్నారు. ఈ శుభ సందర్భంలో, నెక్సస్ హైదరాబాద్ మాల్, జనవరి 1 నుండి జనవరి 28 వరకు జరిగే ముగింపు సీజన్ సేల్ సందర్భంగా పండుగ షాపింగ్‌లో పాల్గొనడానికి పోషకులందరికీ ప్రత్యేక ఆహ్వానాన్ని అందిస్తోంది. అదనంగా, జనవరి 5, 6 మరియు 7వ తేదీలలో అద్భుతమైన ఫ్లాట్ 50% తగ్గింపు డీల్‌లు, జనవరి 2 నుండి 14 జనవరి వరకు సంక్రాంతి సేల్‌తో పాటు, 50% వరకు తగ్గింపులను అందిస్తూ, పండుగ షాపింగ్‌కు మిస్సవలేని అవకాశాన్ని అందిస్తోంది. ఈ సంక్రాంతి, నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో మీ ప్రియమైన వారితో గొప్ప సంస్కృతి మరియు సంప్రదాయంలో మునిగిపోయి, పండుగ కోసం షాపింగ్ చేసే అవకాశాన్ని పొందండి. సంతోషకరమైన కార్యకలాపాలు, ఉత్సాహభరితమైన అలంకరణలు మరియు అసమానమైన షాపింగ్ అనుభవంతో మకర సంక్రాంతి స్ఫూర్తిని స్వీకరించండని తెలిపారు.

## బిసి స్టడీ సర్కిల్- ఖమ్మం ఆధ్వర్యంలో గ్రూప్ ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



బిసి సంక్షేమ శాఖ బిసి స్టడీ సర్కిల్- ఖమ్మం ఆధ్వర్యంలో గ్రూప్ 1, 2, 3, 4 ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణ కు దరఖాస్తుల ఆహ్వానం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసీ డిగ్రీ పాసైన అభ్యర్థులు గ్రూప్ 1, 2, 3, 4 ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణ కు దరఖాస్తులు చేసుకోవలెను అని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 8 నుంచి 20 తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు ను ఈ క్రింది వెబ్సైట్ ద్వార అప్లై చేసుకోవాలని తెలిపారు. ఈ ఉచిత శిక్షణ ఫిబ్రవరి 1 నుండి ప్రారంభం అవుతుందని ఈ శిక్షణ నాలుగు నెలలు ఉండునని అభ్యర్థులకు ఆదాయ ధ్రువీకరణ పత్రం రూ.5 లక్షల లోపు ఉండాలన్నారు. అభ్యర్థుల ఎంపిక విధానం రిజర్వేషన్ మరియు డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుంది. అమలులో ఉన్న నిబంధనల ప్రకారం స్టడీ మెటీరియల్ అందిస్తారు. ఇతర వివరాలకు 08742-227427, 9573859598, 9441931359 నంబర్ల ను సంప్రదించాలని సూచించారు.

## చింతూరు గ్రామానికి చేరిన అయోధ్య రామయ్య అక్షింతలు

**అక్షిత న్యూస్ వాజేడు**

వాజేడు మండలం చింతూరు గ్రామంలో అయోధ్య రామయ్య అక్షింతలు చేరాయి గ్రామస్తులు భక్తులు గడపగడపకు ఊరేగింపుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు, అయోధ్యలో రామాలయం నిర్మాణం భారతదేశ కళ అటువంటి కలనే నెరవేరుతున్న శుభ సందర్భంగా ఇంటింటికి రాముని అక్షింతలు చేర్చి అయోధ్య రామాలయం ఓపెనింగ్ రోజు రాముని దర్శనం కోసం అందరూ రావాలని రామ భక్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలుపెద్ది తాతారావు, కల్లూరి నాగేశ్వరరావు, కన్నెబోయిన రవీందర్, రెడ్డి, జగపతిబాబు, బద్దెల సత్యనారాయణ, శ్రీకాంత్, మాధవ రెడ్డి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం..

### టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ చేతుల మీదుగా అందజేత..




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

తోటి జర్నలిస్టుల సంక్షేమంలో, జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవడంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని మరోసారి చాటిచెప్పింది. గతకొన్ని నెలల క్రితం జాతీయ రహదారి ముత్తంగి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శేరిలింగంపల్లికి చెందిన తెలంగాణ ప్రస్థానం రిపోర్టర్ బి.శ్రీనివాస్ మృతి చెందాడు. దీంతో చనిపోయిన శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకునేందుకు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ముందుకు వచ్చింది. టియుడబ్ల్యూజె రాష్ట్ర, జిల్లా నాయకుల సహకారంతో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 5లక్షల రూపాయలను సేకరించింది. ఈ మేరకు శుక్రవారం పాపిరెడ్డి నగర్ కాలనీలోని శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, రాష్ట్ర నాయకులు ఫైళ్ల విఠల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల చేతుల మీదుగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు 5లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ తమతో పాటు పనిచేస్తున్న జర్నలిస్టు మిత్రులు, వారి కుటుంబాలు ఆపదలో ఉంటే ఆదుకునేందుకు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని మరోసారి నిరూపించారని, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవడంలో, అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టుల ను ఆదుకోవడంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఇప్పటికే శ్రీనివాస్ కుటుంబానికి మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సైతం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని, ప్రభుత్వ పెన్షన్ సదుపాయాన్నీ సైతం కల్పించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి అందాల్సిన ఇతర సంక్షేమ పథకాలను శ్రీనివాస్ కుటుంబానికి అందజేసేందుకు టియుడబ్ల్యూజే కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.కిషోర్ కుమార్ లతోపాటు ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఖమ్మం మహిళా ప్రాంగణం నందు టైలరింగ్ కంప్యూటర్ కోర్సులకు ధరఖాస్తులు ఆహ్వానం

### -జిల్లా మహిళా ప్రాంగణా అధికారిణి వేల్పులు విజేత



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

జిల్లా మహిళా ప్రాంగణం ఖమ్మం నందు నిరుపేద కుటుంబాలకు చెందిన యువతకు పలు రంగాలలో సమర్థవంతంగా ఉచిత శిక్షణను అందించాలని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా 13 నుంచి 21 సంవత్సరాల మధ్య వయసు కలిగిన బాలికలకు ఉచిత భోజన మరియు వసతి సదుపాయాలతో ఈనెల 17 నుంచి టైలరింగ్ కంప్యూటర్ కోర్సుల నందు ఉచిత శిక్షణా తరగతులు ప్రారంబించనున్నారు. టైలరింగ్ కంప్యూటర్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా ప్రాంగణా అధికారిణి వేల్పులు విజేత ఒక ప్రకటనలో తెలియజేసినారు. ప్రారంభం కానున్న శిక్షణ వివరములు: 1) టైలరింగ్- శిక్షణ కాలవ్యవధి- మూడు నెలలు, అర్హత- ఎనిమిదో తరగతి మరియు ఆ పైన చదువుకున్న వారు అర్హులు. 2)కంప్యూటర్ :కాల వ్యవధి- రెండు నెలలు శిక్షణ, పదో తరగతి పూర్తి చేసిన వారు అర్హులు. పైన తెలిపిన ఉచిత శిక్షణ పొందుటకు ఆసక్తి కలిగిన విద్యార్థినులు వెంటనే జిల్లా మహిళా ప్రాంగణం టేకులపల్లి ఖమ్మం నందు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా మహిళా ప్రాంగణ అధికారిని డాక్టర్.వేల్పుల విజేత తెలియజేసినారు. దరఖాస్తులు చేసుకునేవారు వారి యొక్క ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ ఆదాయ ధ్రువీకరణ మరియు విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలను ఒక పాస్పోర్ట్ ఫోటో తీసుకొని మహిళా ప్రాంగణమునకు వచ్చిఈనెల 10లోపు అప్లికేషన్ పూర్తి చేయాలన్నారు. ఈ పోటీ ప్రపంచంలో ఏదో ఒక నైపుణ్య శిక్షణ పొంది తద్వారా ఇంటిలో ఉండే లేదా ఏదైనా ఉద్యోగం పొంది మహిళలు తమ కాళ్ళ మీద తమ నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని దాని కొరకు మహిళా ప్రాంగణం ఎప్పుడు మీ వెంట ఉండి చేయూత ను అందిస్తుందన్నారు. కావున ప్రతి రంగంలో కూడా అవసరం ఉన్న కంప్యూటర్ మరియు మహిళలు ఇంటి వద్దనే ఉండి డబ్బులు సంపాదించుకునే టైలరింగ్ వంటి శిక్షణ లలో తప్పక దరఖాస్తు చేసుకొని ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డాక్టర్ వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియజేశారు.

## దరఖాస్తు కేంద్రాల వద్ద సౌకర్యాలను సమీక్షించి సందర్శించిన టీ పి సి సి జనరల్ సెక్రెటరీ జైపాల్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలు కి అర్హులైన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించే కేంద్రాల్లో వారికీ సంబందించిన సౌకర్యాలు అందుతున్నాయా అని టి పి సి సి జనరల్ సెక్రెటరీ జైపాల్ చందా నగర్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లో పర్యవేక్షించారు. పేద మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి తో చేపట్టిన ఈ ఆరు గ్యారంటీ పథకాల అమలులో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలి అని దానికి ప్రజలు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పోచయ్య, రాజేందర్ లు పాల్గొన్నారు.




## ఖమ్మం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సునీల్ దత్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం పోలీస్ కమిషనర్‌గా సునీల్ దత్ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సీపీ విష్ణు యస్. వారియర్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 2014 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి సునీల్ దత్ ప్రస్తుతం హైద్రాబాద్ సిటీ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా విధులు నిర్వర్తిస్తూ ఖమ్మం సీపీగా బదిలీ అయ్యారు. గతంలో భద్రాచలం ఏఎస్పీగా జగిత్యాల ఏస్పీగా భద్రాద్రికొత్తగూడెం ఎస్పీగా పనిచేశారు. 2022 జులై నెలలో హైద్రాబాద్ డీసీపీగా బదిలీపై వెళ్ళారు. ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో ఈరోజు ఖమ్మం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు.

## నవజీవన్ ఆశ్రమంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



**వరంగల్ , అక్షిత బ్యూరో:**

కేఎల్వి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ కోట యాదగిరి తండ్రి కోట వీరస్వామి 20వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని పట్టణ నిరాశ్రయుల ఆశ్రమం డాన్ బొస్కో నవజీవన్ వరంగల్ ఆశ్రమంలో ఉంటున్నటువంటి అనాథ వృద్ధులకు చలికి వణుకుతున్నందున చలికాలం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నటువంటి నిరాశ్రయులు 50 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమం లో సంస్థ నిర్వాహకులు పాల్గోన్నారు.

## జనగామ జిల్లా ప్రజా పాలన ఏడవ రోజు దరఖాస్తు వివరాలు...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా, నియోజకవర్గం

బచ్చన్నపేట,నర్మెట,తరిగొప్పుల,జనగామ అర్బన్,జనగామ రూరల్,గ్రామ,వార్డు సభలు (15) (9257) దరఖాస్తులు

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం

రఘునాథపల్లి,లింగాల గణపురం,స్టేషన్ ఘనపూర్,చిల్పూర్,జాఫర్ ఘడ్, (8) గ్రామ సభలు,(9434) దరఖాస్తులు,

పాలకుర్తి నియోజకవర్గం

పాలకుర్తి, దేవరుప్పల,కొడకండ్ల,(6) గ్రామ సభలు,(3655) దరఖాస్తులు

జనగామ జిల్లా వ్యాప్తంగా మూడు నియోజకవర్గాల పరిధిలో (29) గ్రామ, వార్డు సభల ద్వారా ఈ రోజు (22346) దరఖాస్తులు ప్రజల వద్ద నుండి స్వీకరించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
శనివారం, 6 జనవరి 2024 | పేజీలు : 8



### మొక్కలను మలచడం స్ఫూర్తినిచ్చే అంశం



వార్త 8లో

## అభయ హస్తం గ్యారంటీ పథకాలకు శ్రీకారం



వార్త 2లో



### దరఖాస్తు ఫారాలు అందరికి అందించాలి ..ఎంఎల్ఏ బిఎల్ఆర్

వార్త 3లో



### తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మార్పుకై కౌన్సిలర్స్ అత్యవసర భేటీ

వార్త 8లో

## నేడు ప్రజా భవన్‌లోకి ప్రవేశం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ప్రజలకు మరింత దగ్గర కావడానికి ప్రజా పరిపాలన కొనసాగించడానికి క్యాంప్ కార్యాలయం ( ప్రజా భవన్)లో ఈ నెల 6న ఉదయం 10 గంటలకు ప్రవేశిస్తున్నానని సోషల్ మీడియాలో తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, పట్టణ, మండల నాయకత్వం జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, మాజీ ఎంఎటీసీలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు, ఉద్యోగ సంఘాలు, అన్ని కుల సంఘాల నాయకులు, ఎన్ఎస్ ఐయు నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ విభాగాల, ఐఎన్టియుసి, మహిళా కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు ప్రాణ సమానులైన మిర్యాలగూడ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.





### పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇళ్ల స్థలాల పంపిణీ చేపట్టాలి

వార్త 8లో



### మనువాద పాలకులకు గుణపాఠం చెప్పాలి

వార్త 8లో



### అయ్యప్ప స్వామి అనుగ్రహం ఎల్లప్పుడు ఉండాలి ...మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

వార్త 8లో



### మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షునిగా యాతాకుల రాజన్న మాదిగ

వార్త 2లో

# ప్రజలందరికి అభయ హస్తం...బిఎల్ఆర్













**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీలకు శ్రీకారం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలంలోని వాటర్ ట్యాంక్ తండా, దామరచర్ల మండలంలోని కేశవపురం, వాచ్యతండా గ్రామాల్లో లో పాల్గొని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-బిఎల్ఆర్ గ్రామ ప్రజలకు దరఖాస్తు ఫార్మ్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం జనవరి 6 వరకు కొనసాగుతుందని ప్రజలు అందరూ సంయమనం పాటిస్తూ అధికారులకు సహకరిస్తూ తమ దరఖాస్తులు అందజేయాలన్నారు. రాష్ట్రంలో కొత్త కరోనా కేసులు కూడా వస్తుండడంతో ప్రతీ ఒక్కరూ సామాజిక దూరం పాటిస్తూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని అన్నారు. దరఖాస్తు అప్లికేషన్ ఫార్మ్ లు బయట కొనరాదని, ప్రభుత్వమే ఉచితంగా ప్రతీ ఒక్కరికీ అందజేస్తుందన్నారు. రేషన్ కార్డు లేని వారు ఎవరు నిరుత్సాహ పడకూడదని, రేషన్ కార్డు లేకపోయినా కూడా అప్లికేషన్ చేసుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 10 సవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదన్నారు. అప్లికేషన్ తో పాటు ఒక తెల్ల కాగితంపై రేషన్ కార్డు అప్లికేషన్ కూడా రాసి ఇవ్వొచ్చన్నారు. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది పడకుండా ప్రతిఒక్కరి దగ్గర అప్లికేషన్ ఫార్మ్ లు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, దామరచర్ల ఎంపిడిఓలు, తహశీల్దార్లు గార్లపాటి జ్యోతిలక్ష్మి, కృష్ణమూర్తి, ఎన్. హరిబాబు, ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎఇ ఆదినారాయణ, ఎంపిపి ది.నందిని రవితేజ, అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు ఇతర ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అభయ హస్తం గ్యారంటీ పథకాలకు శ్రీకారం






**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజాపాలన కార్యక్రమంలో అభయ హస్తం గ్యారంటీ పథకాల కు వార్డు సభలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లుమున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఆరు వార్డులలో ప్రజా సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా శుక్రవారం జనవరి 5, 2024 రోజున వార్డ్ నెం. 37 వార్డ్ నెం. 38 వార్డ్ నెం.39, వార్డ్ నెం.40, వార్డ్ నెం. 41 వార్డ్ నెం. 42 వార్డులలో వార్డు సభ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు గారు వార్డ్ నెం.37 అరబిందో పబ్లిక్ స్కూల్, రవీంద్ర నగర్ దగ్గర నిర్వహించిన ప్రజాసభ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . అదేవిధంగా వార్డ్ నెం.38, అంగన్ వాడి సెంటర్, శివరాం నగర్, వార్డ్ నెం.39, యాదవ సంఘం, గాంధీనగర్, వార్డ్ నెం.40, ఆర్యసమాజ్ మందిర్, సావర్కర్ నగర్, వార్డ్ నెం. 41 పద్మావతి కాలనీ పార్క్ మరియు వార్డ్ నెం.42 %=జ% కాలనీలలో వార్డు సభ కార్యక్రమంలో కమిషనర్ గారు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వార్డ్ ఆఫీసర్లు దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. కొత్త రేషన్ కార్డుల గూర్చి ప్రభుత్వం వద్ద నుంచి ఎటువంటి ఫార్మేట్ రాలేదని, వాట్సఅప్ లలో వచ్చే ఫార్మేట్ ను ప్రజలు ఎవరు నమ్మొద్దని స్పష్టం చేశారు. 6వ తేదీ వరకు ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు సంబంధిత వార్డు కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, వార్డ్ ప్రజలు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తు ఫారాలు అందరికి అందించాలి..ఎంఎల్ ఏ బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రజాపాలనకు ఇంకా రెండురోజులే కీలకమని అర్హులందరికీ దరఖాస్తు ఫారాలు అందించే చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. శుక్రవారం ఉదయం మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జనవరి 5, 6న నిర్వహించబోయే ప్రజాపాలన కార్యక్రమంపై అధికారులతో సమీక్షించారు. సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ చివరి రెండు రోజుల ప్రజాపాలన కార్యక్రమం చాలా కీలకమని, కౌంటర్స్ సంఖ్య పెంచైనా సరే ప్రతిఒక్కరి దగ్గర అప్లికేషన్ ఫార్మ్స్ తీసుకునేలా అధికారులు అంతా బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే దరఖాస్తు ఫార్మ్స్ అందక చాలా మంది జిరాక్స్ లు తీసుకుంటున్నారని ప్రతి ఒక్కరికి ఫార్మ్స్ అందజేయాలన్నారు. జనవరి 6 వరకు మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తామనే విషయాన్ని ప్రతిఒక్కరికీ తెలియజేయాలన్నారు. సమావేశంలో ఆర్డీఓ బి.చెన్నయ్య, మిర్యాలగూడ, మాడ్గులపల్లి, దామరచర్ల, అడివిదేవులపల్లి, వేములపల్లి తహసిల్దార్లు ఎన్.హరిబాబు, ఎండి . జమీరుద్దిన్, సురేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎంపిడిఓలు గార్లపాటి జ్యోతిలక్ష్మి, జితేందర్ రెడ్డి, కృష్ణమూర్తి, మసూద్ షరీఫ్, జానయ్య, మునిసిపల్ కమిషనర్ పూర్ణచంద్రరావులు పాల్గొన్నారు.

# మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షునిగా యాతాకుల రాజన్న మాదిగ

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**



సూర్యాపేట జిల్లా ఎం ఎస్ పి మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షునిగా యాతాకుల రాజన్న మాదిగ ఎన్నికయ్యారు. స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రం డా బాబుజగ్జీవన్ రామ్ జమ్మిగడ్డ భవనంలో సూర్యాపేట జిల్లా మహాజన సౌషలిస్టు పార్టీ ( ఎంఎస్పి )ఎన్నిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్పి, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి తూరుగ అంజన్న మాదిగ హాజరై నూతన జిల్లా కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది... ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాజన నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా సమాజంలో అసమానతలు పైన పోరాటాలు చేస్తూ, ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సామాజిక న్యాయమేనా ఈ పోరాటానికి ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చి ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ మహోతరమైన ఉద్యమం ద్వారా, అణగారిన కులాల రాజ్యాధికారానికి మహాజనులంతా ఏకం కావాలని అన్నారు.ఎంఎస్పి, ఎంఆర్పీఎస్ నాయకులు మరియు జిల్లా కో ఇంచార్జ్ ములకలపెల్లి రవిమాదిగ ,ఎంఆర్పీఎస్ సూర్యాపేట జిల్లాఅధ్యక్షులు చి%శీ%త వినయ్ మాదిగ,సినియర్ నాయకులు గుద్దేటి యల్లయ్య మాదిగ,మారేపల్లి సావిత్రమాదిగ,పిడమర్థి నాగేశ్వరీ మాదిగ, బోడశ్రీరాములు,యర్రా వీరాస్వామి మాదిగ,పట్టణఅధ్యక్షులు బొజ్జ వెంకన్న మాదిగ,
మ%శీ%డలాల అధ్యక్షులు మేడి కృష్ణమాదిగ,తాటిపాముల నవీన్ ,చెర్కుపల్లి సతీష్ మాదిగ కిరణ్ మాదిగ,గుద్దేటి కిరణ్ మాదిగ,వెంకన్న మాదిగ,తదితరులు పాల్గొన్నారు..

“లిమహాజన సోషలిస్ట్ పార్టీ

ఎంఎస్ పి సూర్యాపేట జిల్లా నూతన కార్యవర్గం కూర్పు ఈ విధంగా వుంది

1. అధ్యక్షులు :
యాతాకుల రాజన్న మాదిగ.
2. అధికార ప్రతినిధి:
ఏపూరి రాజు మాదిగ
3. ఉపాధ్యక్షులు:
పాల్వాయి బాలయ్య మాదిగ
4. ఉపాధ్యక్షులు: సిద్దెల శ్రీనుమాదిగ

# కత్తిపీటతో భార్యపై భర్త దాడి, అరెస్టు చేసి రిమాండ్ పంపిన: ఎస్ఐ కె .సతీష్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవలూరు గ్రామానికి చెందిన దండుగుల లక్ష్మికి , దండుగుల నరేష్ తో 18 సంవత్సరాల క్రితం వివాహం జరిగినది. వీరికి ముగ్గురు సంతానం కలదు. నరేష్ మద్యానికి బానిసై తరచూ లక్ష్మీని కొట్టుతో శారీరకంగా, మానసికంగా చిత్రహింసలు పెట్టేవాడు. ఈ క్రమంలో శుక్రవారం రోజున మధ్యాహ్నం లక్ష్మి తన ఇంట్లో పెట్టిన డబ్బులు కనిపించడం లేదని, నరేష్ ను అడగగా అందుకు కోపంతో నరేష్ లక్ష్మిని నాన్న బూతులు తిట్టి చంపాలనే ఉద్దేశంతో ఇంట్లో ఉన్న కత్తిపీట తన వెంట తెచ్చుకొని లక్ష్మి మెడ పై నరుకుతుండగా ఆమె చేయి అడ్డుపెట్టగా చేతికి బలమైన రక్త గాయమైనది. వెంటనే అక్కడే ఉన్న లక్ష్మి కొడుకు ఆమెను జనగామ జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లి అడ్మిట్ చేసినాడు.




లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బచ్చన్నపేట ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం, నరేష్ ను రిమాండ్ కి పంపినట్లు తెలిపారు.

# కుల్సుంకు కాంస్య పతకం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్ రాష్ట్రం బైతుల్ పట్టణంలో ఇటివల జరిగిన జాతీయ తైక్వాండో అండర్ - 14, 26కేజి విభాగం పోటీలలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన మాయెర కుల్సుం కాంస్య పతకం సాధించింది. పట్టణంలో ని ఎస్ఆర్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్నది. మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్లో నివసిస్తున్న ఆమె కాంస్య పతకం పట్ల తల్లిద ండ్రులు ఫర్జానా బేగం, సాదిక్ అలిలు సంతోషం వ్యక్తం చేశారు.

# ఏడిఎంఎస్ ఈవి ఎలక్ట్రిక్ బైక్ షోరూంను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



ఖమ్మం నగరం బైపాస్ రోడ్ లో గల వాసిరెడ్డి కళ్యాణ మండపం ఎదురుగా ఎలక్ట్రిక్ ఎడిఎంఎస్ ఇవి షోరూం నజీర్ ఉమర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రిక్ ఈ బైక్ షోరూంను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షోరూం పార్ట్నర్స్ నజీర్ ఉమర్ లను మంత్రి తుమ్మల అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూరాష్ట్రంలో అభివృద్ధి పథములో దూసుకుపోతున్న సమయంలో కస్టమర్లకు పెట్రోల్ ఆదా చేసే ఎలక్ట్రిక్ ఈ బైక్ లు ప్రజలకు అందుబాటులోకి రావడం చాలా సంతోషకరమన్నారు. పెట్రోల్ ఆదా చేసుకోవచ్చని కస్టమర్లు వినియోగించుకోవా లని మంత్రి తుమ్మల అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంఎస్ ఇవి షోరూం అధినేతలు నజీర ఉమర్ మరియు ఏడిఎంఎస్ కంపెనీ అధినేతలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంకి గ్రామంలో జిల్లా స్థాయి టోర్నమెంట్ ప్రారంభం

## - ప్రారంభించిన సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎస్ఐ లక్ష్మయ్య



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, మరియు రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని కలగ చేస్తాయని, గ్రామంలోని యువకులంతా ఉత్సాహంగా పాల్గొని ఈ యొక్క క్రీడోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆవనగంటి నాగేష్, ఎడ్ల నరేందర్ రెడ్డి, ఆయిటిపాముల పెద్దులు, కనతాల శశిధర్ రెడ్డి, ఎర్రోళ్ల నరసింహ, తాటిపాముల కిరణ్, గంజి భాస్కర్, ఆవనగంటి ప్రవీణ్, మధు మరియు క్రీడాకారులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



# ఆన్లైన్ నమోదు జాగ్రత్తగా చేయాలి



## - జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా సూచన

## - ప్రారంభమైన శిక్షణా తరగతులు

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్షిత ప్రతినిధి**

ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే డాటా ఎంట్రీ సిబ్బందికి సూచించారు. శుక్రవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్ నమోదు చేసేందుకు డేటా ఎంట్రీ సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్స్ ద్వారా అభయ హస్తం క్రింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై ఆన్లైన్ నమోదు చేసే విధానంపై రిసోర్స్ పర్సన్స్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు దరఖాస్తులో పేర్కొన్న ప్రకారం మాత్రమే వివరాలను ఆన్లైన్ నమోదు చేయాలని, నమోదు అనంతరం ప్రివ్యూ చూశాక సబ్మిట్



చేయాలని, అనంతరం వచ్చిన నెంబరును సంబంధిత దరఖాస్తుపై తప్పనిసరిగా వ్రాయాలని సూచించారు. డాటా ఎంట్రీ చేసిన తరువాత మీకిచ్చిన దరఖాస్తులను తిరిగి జాగ్రత్తగా సంబంధిత సూపర్వైజర్లకు అందచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, జిల్లా పంచాయితీ అధికారి సునంద, శిక్షణా రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుని సెల్ ఫోన్ లో స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ఉండాలి

### మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్

**కోదాడ, అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ తెల్లబల్లి పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశాలు జరిగాయి ఈ సమావేశానికి కాంప్లెక్స్ హెచ్ఎం జయ రామారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో టెక్స్ట్ బుక్ వర్క్ బుక్ సమానంగా ఉపాధ్యాయులు బోధించాలి మరియు పాఠశాలలోని రికార్డులన్నీ సక్రమంగా అప్డేట్ చేసుకోవాలి. ముఖ్యఅతిథిగా నడిగూడెం మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుని సెల్ ఫోన్ లో స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ తప్పనిసరిగా ఉండాలి కార్యక్రమంలో అకాడమిక్ బబుల్ మంత్ డిసెంబర్ 12 నుండి జనవరి 11 వరకు జరుగుతుంది కావున కార్యక్రమాల్లో ముఖ్యమైన ఆరు సూత్రాలను పాటించగలరు ఎఫ్ ఎల్ ఎన్ పోస్టర్లను తరతి గదిలో ఉంచాలి.ప్రతి ఉపాధ్యాయుడు టెక్స్ట్ బుక్ వర్క్ బుక్ సమానంగా బోధిస్తూ ఉండాలి ప్రతిరోజు కచ్చితంగా లైబ్రరీ పీరియడ్ లో చదవటం రాయటం చేయించగలరుఈ కార్యక్రమంలో



కాంప్లెక్స్ కార్యదర్శి సిహెచ్ బిక్షం సిఆర్పి నందిగామ రామారావు ఆర్ పి లు జి సైదులు ఎం రంగయ్య ఎం ఓంకారయ్య ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, రమేష్ సుజాత పద్మ ఉపేందర్ రెడ్డి రవీందర్ రెహమాన్ శ్రీధర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.నేడే ఆఖరి రోజు మండల విద్యాధికారి సలీం షరీఫ్రాష్ట్రంలోని అన్ని గురుకులాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్షకు జనవరి 6 వ తారీకు ఆఖరి రోజు కావున సంబంధిత ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష రాయుటకు ఈ ఒక్కరోజు మాత్రమే ఆఖరి రోజు కావున త్వరగా దరఖాస్తు చేసుకోగలరు.

# ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం నెహ్రూ నగర్ లో నూతనంగా నిర్మించిన ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఆస్పత్రిలో అందరికీ నాణ్యమైన వైద్యం అందిస్తూ సమాజానికి తమవంతు సేవ చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ లు డా.కేసోజు భరత్ బాబు -ప్రశాంతిడా.టీ హరిప్రసాద్ రావు డా.వీ భాస్కర్ డా.కృష్ణ ప్రసాద్ డా. వీ. జీవన్ కుమార్ డా.బీ గౌతమ్ వినయ్ డా.హేమంత్ డా.రాజ్ కుమార్ లు మధు తదితురులు పాల్గొన్నారు.రాజ్య సభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర ఖమ్మం మేయర్ నీరజ సూడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తదితురులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా ప్రశాంతి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ భరత్ బాబు మాట్లాడుతూ పదేళ్లుగా కార్పొరేట్ హాస్పిటల్ కి దీటుగానే వైద్యం అందించామని కరోనా లాంటి సమయంలోనూ ప్రాణాలను పణంగా పెట్టి అనేకమందికి ప్రాణాలను కాపాడమని తెలిపారు గతంలో ఖమ్మంలో క్రిటికల్ కేర్ హైదరాబాదు లేక విజయవాడ ఆసుపత్రికి రోగులు తీసుకొని వెళ్తే మార్గమధ్యంలోనే వైద్యం అందక అనేకమంది మృతి చెందినటువంటి సంఘటనలు చూసి ఖమ్మంలోనూ ప్రశాంతి హాస్పిటల్ లో వైద్యం అందించాలని నిర్ణయించుకున్నాం. అందుకే రోగుల ప్రాణాలను కాపాడేందుకు శక్తివంచన లేకుండా తక్కువ ఖర్చుతో పేద మధ్యతరగతి కుటుంబాలను ఆదుకుంటూ వారికి అండగా నిలుస్తున్నాం ఈ 10 ఏళ్లలో మాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు భవిష్యత్తులో కూడా ఇలాగే అండగా నిలవాలని కోరుకుంటున్నాన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలు వెంటనే అమలు చేయాలి

**గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలు వెంటనే అమలు చేయాలనిడెమో క్రేటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ములుగు వరంగల్ ఇంచర్జ్ కారెం ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలన లాగా హామీలు మరవద్ధని చాల మంది నిరుపేద ప్రజలు ఇప్పటికీ కుడు గూడు లేక చాల ఇబ్బంది పడుతున్నారు వాళ్ళ జీవితాలు చాల అఘమ్య గోచరం గా వున్నాయని అన్ని ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నారు కానీ వాళ్ళ జీవితాలను మార్చే ప్రభుత్వాలు లేవని బీ అర్ ఎస్ ప్రభుత్వ వ్యతిరేక త తో కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు గెలిపించారని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అన్ని హామీలను అమలు చేసి నిరుద్యోగులకు వెంటనే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. చాలామంది నిరుపేదలు కూలి నాలి చేస్తూ కిరాయిండ్లలో గడ్డి గుడిసెలలో జీవనం కొనసాగిస్తున్నారని అర్హులైన వాళ్లందరికీ ఇల్లు కేటాయించా లని కారెం ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు.



# ఆదివాసి హక్కులను సాధించుకోవాలి.

### ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్.

### నూతన మండల అధ్యక్షుడిగా మోకాళ్ళ వెంకటేష్.



**తాడ్వాయి, అక్షిత ప్రతినిధి**

ఆదివాసీల హక్కుల కోసం ఆదివాసీలంతా ఏకమై హక్కులు సాధించుకోవాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు కోరగట్ల లక్ష్మణరావు ఆధ్వ ర్యంలో సమీక్ష నిర్వహించారు. ఆదివాసి చట్టాలను జీవోలను కాపాడుకోవడానికి ఆదివాసీలు ఉద్యమం లో పాల్గొనాలని ఆదివాసీలకు విద్యా, ఉపాధి, కల్పనకు ఆదివాసిలంతా ఒక్కటై కాపాడుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన మండల అధ్యక్షుడిగా మోకాళ్ల వెంకటేష్ ను ప్రధాన కార్యదర్శిగా యాలం విక్రమ్,జువాజి మోహన్ రావు,కృష్ణ, వెంకటేష్, స్వామి, సమ్మయ్య తాడ్వాయి మండల ఆదివాసి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా పోడెం శోభన్,ప్రధాన కార్యదర్శి గా కొప్పుల జగన్నాధ రావు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్గా పోదాం నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుల కోరం రాంబాబు,అన్వేష్, ముత్యాలరావు, ఎన్నుకున్నా రు. తుడుం దెబ్బ నాయకులు కుంజ నారాయణ, మల్లయ్య, నల్లబోయిన లక్ష్మణరావు,కోరగట్ల జగన్, సమ్మయ్య, అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న ను కలిసిన సాయి కుమార్ గౌడ్

**- పలు అంశాలపై చర్చ**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న ను ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ శుక్రవారం క్యూ న్యూస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రంలో ఉన్న రాజకీయ, పరిస్థితులు, పలు రకాల అంశాలపై చర్చించారు. సాయి కుమార్ గౌడ్ కి మల్లన్న కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరటి స్వామి యాదవ్, రాపోలు శ్రీకాంత్, కడారి అభినేష్, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలు ..బిక్షపతి





## ఆరు గ్యారంటీలపై సమన్వయంతో పని చేయాలి అధికారులు అంతా.. జమీరుద్దీన్

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఆరుగారెంటీలు అమలులో భాగంగా మండలపరిది లోని చిరుమర్తి, గజలాపురం గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మండల ఇన్చార్జి జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి, తాసిల్దార్ షేక్ జమీరుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలలో తెలంగాణ ముఖ్యమంత్రి మహిళలకు ఉచిత ప్రయాణం ఆరోగ్య శ్రీ హామీలను వెంటనే అమలు చేశారన్నారు మిగతా హామీలను వంద రోజులలో అర్హులైన వారికి పూర్తి చేస్తామన్నారు ప్రభుత్వ పథకాలను అందించాలానే లక్ష్యంతోనే ప్రజల ముంగిటకు ప్రజాపాలన కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే అధికారులు వచ్చి దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తారని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు అర్హులైన ప్రజలందరూ ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో చిరుమర్తి సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం, గజలాపురం సర్పంచ్ స్రవంతి నరసింహ,ఏపిఎం నిజాముద్దీన్, ఆర్ఐ అక్తర్ అలి, ఏ ఆర్ ఐ రేణుక, పంచాయతీ కార్యదర్శి లు ఆసిఫ్, శ్రవణ్ రెడ్డి,అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మీరు చల్లగా ఉండాలయ్యా..

**-మా ప్రాణాలు కాపాడుతున్న దేవుడు**

**-అంటూ జనగామ ఎమ్మెల్యే పల్లాకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు...!!!**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

హైదరాబాద్ ఘట్ కేసర్ లోని నీలిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ నియోజకవర్గ ప్రజలను శుక్రవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు..రోగులను ఆప్యాయంగా పలుకరించి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు..అనంతరం భాధిత కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడారు.. ఎవరూ ఆందోళన చెందవద్దు..మీకు నేనున్నాంటూ భరోసా కల్పించి, ధైర్యం చెప్పారు.. దింతో మీరు సల్లగా ఉండాలయ్యా.. మా జనగామ నియోజకవర్గకు ఎమ్మెల్యేకావడం మాకు చాలా అదృష్టం.. మా ప్రాణాలు కాపాడుతున్న దేవుడు మీరు..అంటూ బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు...

# మత్తడి స్థలాన్ని- దేవాదుల కాలువను పరిశీలించిన సిపిఎం నాయకులు

**చేర్యాల,జనవరి 5 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల దేవాదుల కాలువ ను కబ్జా చేసి ఎలాంటి అనుమతులు లేకుండా ఇల్లు ను కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కట్టాడని,బి ఆర్ఎస్ ఎమ్మెల్యేగా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఉన్నప్పుడు పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని కబ్జా చేశాడు. ఈ ఇరువురూ చేర్యాల ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి విమర్శించారు. శుక్రవారం సిపిఎం పార్టీ బృందంతో కలిసి దేవాదుల కాలువను మరియు పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కబ్జా చేసిన స్థలానికి కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకరిస్తున్నరని, దేవాదుల కాలువలో కట్టిన ఇల్లు ను మున్సిపల్ అధికారులు, లేక దేవాదుల కాల్వకు సంబంధించిన అధికారులు స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ముత్తిరెడ్డి 2540 గజాల మత్తడి స్థలాన్ని కబ్జా చేస్తే, దేవాదుల కాలువ స్థలం12గుంటల స్థలాన్ని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కబ్జా చేసి ఇల్లు నిర్మాణం చేశారని, వీరికి వ్యతిరేకంగా సీపీఎం పార్టీ అద్వర్యం లో ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, చేర్యాల ప్రాంత ప్రజలు పోరాటానికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చెట్టిపల్లి సత్తిరెడ్డి,రాంసాగర్ సర్పంచ్ రవీందర్,జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, అలెటి యాదగిరి, బద్దీపడిగా కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్, నాయకులు రాళ్లబండి నాగరాజు ,తేలు ఇస్తారి , శ్రీహరి,శోభ, మల్లేశం,ప్రభాకర్ సాయిలు, బలస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఇక్కడి చిరునామా ఉంటే చాలు

**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముద్రణ పర్వాలేదు**



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్ టిసిబస్సులలో బాలికల, మహిళలు, ట్రాన్స్ జెండర్ లుఉచిత ప్రయాణం కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ముద్రణ చేసిన తెలంగాణ ప్రాంత చిరునామా కలిగిన ఆధార్ కార్డ్ కూడా చూపించి ప్రయాణం చేయ వచ్చని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆధార్ కార్డ్ తో పాటు,డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డ్, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు నివాస అడ్రస్ తో జారీ చేసిన గుర్తింపు కార్డ్ లు దివ్యాగులు,సీనియర్ సిటిజన్ సంక్షేమ డైరెక్టరేట్ జారీ చేసిన గుర్తింపుకార్డులను చూపించిఏదైనా ఒరిజినల్ చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చని, ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) బస్సులలో మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అన్ని వయసుల బాలికలు, మహిళలు,ట్రాన్స్ జెండర్స్ కుఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ జీ.వో. ఎంఎస్. నెంబర్ 47ను జారీ చేసిందని ఆయన తెలిపారు.. అట్టి ఉత్తర్వుల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా ఆర్డినరీ (పల్లె వెలుగు, మినీ పల్లె వెలుగు), డిస్ట్రిక్ట్ ఎక్స్ప్రెస్, బస్సులలో తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తూ విధిగా గుర్తింపు కార్డులైన ఆధార్, ఎన్నికల సంఘం జారీ చేసిన గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ జారీ చేసిన ఐడి కార్డు, డిజేబుల్, సీనియర్ సిటిజన్స్ డైరెక్టరేట్ జారీ చేసిన గుర్తింపు కార్డ్ లు ఒరిజినల్ చూపించి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందాలని ప్రజలకు ఆయన ఈ ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.

# తొలగించిన గోడను నిర్మించాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్లో తొలగించిన గోడ వెంటనే నిర్మించాలి పట్టణంలో ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్లో క్రీడాకారులు పాదచారులు విద్యార్థులు క్యాంపు గ్రౌండ్ చుట్టూ ఉన్న గోడ కూలగొట్టిన గోడ తక్షణమే నిర్మించాలని ధర్నా చేపట్టారు క్రీడాకారులకు చాలా ఇబ్బందిగా ఉన్నది మరియు రోడ్డు మీద నుంచి వాహనాలు క్యాంపు గ్రౌండ్ లోపటికి వస్తున్నయి వాళ్లకు క్రికెట్ ఆడే బాలు తగిలి గాయాలవుతున్నాయి కావున తక్షణం గోడ నిర్మించాలని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు పలుమార్లు అధికారులకు విన్నవించిన ఉపయోగం లేదు ఈ కార్యక్రమంలో జాడి రాజు ,బీసీ సంగం నాయకులు మురళి యాదవ్ , పార్టీ పట్టణ అధ్యక్షులు మోసిన్, లల్లు క్రీడాకారుడు, గురుదేవ్ సుఖేందర్ సింగ్ గురు ప్రీత్ సింగ్, ఆసిఫ్, శ్రీనివాస్ ఎస్ ఎస్ వి అంజయ్య ఆతీఫ్,నసర్ బాబా, గౌస జానీ బాబా, లల్లు ఆర్ఎంపీ గౌస్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలి

**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

ఖమ్మం/అక్షిత బ్యూరో :



ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజాపాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసే అంశంపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ రూపొందించిందని మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ ఆపరేటర్ లు ఆన్ లైన్ ప్రజాపాలన వెబ్ సైట్ లో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చి తమ దరఖాస్తులు సమర్పించారని అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు సదరు దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం చాలా కీలకమని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి చిన్న పొరపాటు కూడా లేకుండా ఆన్లైన్లో భద్రపరచాలని కలెక్టర్ అన్నారు.ప్రజాపాలన వెబ్ సైట్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు లాగిన్ అందిస్తామని మండలాలలో అవసరమైన మేర కంప్యూటర్లు వేగవంతమైన అంతర్జాలం మొదలగు ఏర్పాట్లు చేశామని వెంటనే దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేయడం ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన జనవరి 17 గడువు ఉన్నప్పటికీ మన జిల్లాలో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులను పూర్తిస్థాయిలో సంక్రాంతి లోపు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల ఆధార్ కార్డు రేషన్ కార్డు నెంబర్ వారి కుటుంబ సభ్యుల వివరాలు వారు దరఖాస్తు చేసుకున్న పథకాలకు సంబంధించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నమోదు చేసి సమర్పించాలని కలెక్టర్ అన్నారు. ఆన్లైన్ ప్రక్రియ సూచించిన కేంద్రాలు ఎంపిడివో తహసీల్దార్ మునిసిపల్ కార్యాలయాలు తదితర దగ్గర మాత్రమే చేపట్టాలని ఆయన తెలిపారు. పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం చేసినట్లు ప్రక్రియను వారి సమక్షంలో చేపట్టాలని సందేహాలుంటే వారితో నివృత్తి చేసుకోవాలని ఆయన అన్నారు.దరఖాస్తుల్లో ఉన్న వివరాలు నమోదు చేయాలని యూజర్ ఐడి లాగిన్ లు గోప్యంగా ఉంచాలని ఇతరులకు ఇవ్వవద్దని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ అప్పారావు డిఆర్డీవో విద్యాచందన డిపిఓ హరికిషన్ ఇడిఎం దుర్గాప్రసాద్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు ఖాతాదారులకు సమయానుకూలంగా ఉండాలి

## భద్రాద్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ పట్టణంలోని భద్రాద్రి కో ఆపరేటివ్ బ్యాంకు ను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి. ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖాతాదారులు సంతృప్తి చెందినప్పుడే బ్యాంకు పురోగతి సాధిస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, బ్యాంక్ చైర్మన్ చెరుకూరి. కృష్ణమూర్తి, డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు. ఖమ్మంలో ఒక్క శాఖతో మొదలుపెట్టి అంచలంచలుగా కృషి పట్టుదలతో, ఖాతాదారులకు నమ్మకమైన సేవలందించి ఉమ్మడి నాలుగు జిల్లాల్లో 17 బ్రాంచులను విస్తరించడం వెనుక వారి కృషి, పట్టుదల, శ్రమ ఎంతో ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు





ఆర్థికంగా చేయూతనందించేందుకు రుణాలు అందించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడుతున్నందుకు బ్యాంకు యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం చైర్మన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ, తమ బ్యాంకు 930 కోట్ల టర్నోవర్ తో నడుస్తుందని గృహ,వ్యాపార, విద్య, చిన్న తరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు రుణాలు తక్కువ వడ్డీకి అందిస్తున్నామని ఇట్టి అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,జిల్లా కోపరేటివ్ అధికారి నామ శ్రీధర్, స్థానిక కౌన్సిలర్ లెక%శీ%ల రమాదేవి నిరంజన్ రెడ్డి,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కసినిడి. జయప్రకాష్, గాదంశెట్టి,శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ లు సన్నే,ఉదయ ప్రతాప్, వేములపల్లి. వెంకటేశ్వరరావు,సీఈఓ దాసరి వేణుగోపాల్, కోదాడ బ్రాంచ్ మేనేజర్. వీరపల్లి. కృష్ణమూర్తి భద్రాద్రి బ్యాంక్ ఇతర శాఖల మేనేజర్లు, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కొమ్మూరి కి మంత్రి పదవి కేటాయించాలి.

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిడ్డిగ రమేష్...!**

జనగామ, అక్షిత ప్రతినిధి:



జనగామ మాజీ ఎమ్మెల్యే, అభివృద్ధి ప్రదాత, జన హృదయ నేత కొమ్మూరి ప్రతాపరెడ్డికి ఎమ్మెల్సీ నీ ఇచ్చి మంత్రి పదవి కేటాయించాలి,దిడ్డిగ రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప బి ఆర్ ఎస్ పార్టీ ఏలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యేగా ఉన్న కొమ్మూరి ప్రతాపరెడ్డి గత చేర్యాల ప్రస్తుత జనగామ నియోజకవర్గాన్ని సస్య శ్యామలం అయ్యేవిధంగా ప్రాజెక్టు నిర్మాణాలు చేసి కెనాల్ కాలువలు తవ్వించి బీడు భూములకు నీటిని అందించి రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన కొమ్మూరి ప్రతాపరెడ్డికి ఎమ్మెల్సీ సీటు కేటాయించి కేబినెట్ హోదా కల్పించాలని అన్నారు.జనగామ నియోజకవర్గం అలాగే అన్ని నియోజకవర్గాలు అభివృద్ధికి నాంది పలుకుతుందని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానాన్ని మీడియా ద్వారా కోరుతున్నట్లుగా తెలిపారు.

# నేనున్నా..అధైర్యపడొద్దు..

**-నియోజకవర్గ ప్రజలందరికి ఉచితంగా వైద్యం అందిస్తా**

**-చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్యంపై ఆరా..**

**-మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆదేశాలు..**

**-సేవను కొనియాడుతున్న జనగామ ప్రజలు**

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

జనగామ, అక్షిత ప్రతినిధి:





జనగామ నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను..ఎవరూ అధైర్యపడొద్దని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు..హైదరాబాద్ ఘట్ కేసర్ లోని నీలిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ నియోజకవర్గ ప్రజలను శుక్రవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు..ఈ సందర్భంగా వారి క్షేమాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకోవాలని మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఆరోగ్యంపై ఆరా తీసి, బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడాన్ని జనగామ నియోజకవర్గ ప్రజలు హర్షిస్తున్నారు...



# ప్రజా పాలన దరఖాస్తులను పకడ్బందీగా ఆన్లైన్...







## (ప్రజా పాలన ప్రత్యేక వెబ్సైట్) లో నమోదుకు చర్యలు...!!

## జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య...!!!

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం నాడు,జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ హాలులో ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తుల డేటా పై వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యమాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసేటప్పుడు దరకాస్తుదారు పేరు, వారు ఏయే ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు, రేషన్, ఆధార్ కార్డుల వివరాలు, దరకాస్తు పత్రంలో నమోదు చేసిన తదితర సమాచారాన్ని పక్కాగా డేటాను నమోదు చేయాలన్నారు. పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా ఆపరేటర్లు నమోదు చేయాలన్నారు. డిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి ఆరో తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. శుక్రవారం రోజు నుండే డేటా ఎంట్రీని ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జనవరి 12వ తేదీ నాటికి ప్రజా పాలన వెబ్ సైట్ లో అన్ని వివరాలు నమోదు చేసే విధంగా అధికారులు, ఆపరేటర్లు కృషి చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అత్యంత జాగ్రత్తగా సరైన వివరాలతో డేటాను నమోదు చేయాలన్నారు. దరఖాస్తు దారుల వివరాలు ఆన్ లైన్లో నమోదు చేసే డేటా ఆపరేటర్లు చాలా జాగ్రత్త వహించాలన్నారు. దరఖాస్తు ఫారాలను భద్రంగా ఉంచాలన్నారు. హైదరాబాద్ లో శిక్షణ పొందిన ఆపరేటర్లు ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్థులను ఏవిధ ంగా ప్రజా పాలన వెబ్ సైట్ లో నమోదు చేయాలనే వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఆపరేటర్లకు వివరించారు. ఈ కంప్యూటరీకణ కోసం జిల్లా అధికారులను ప్రత్యేకంగా నియమించినట్లు ఎలాంటి పొరపాట్లు జరగకుండా వారు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పర్మర్ పింకేశ్ కుమార్ డిఎఓ వినోద్ కుమార్ , కలెక్టరేట్ ఏఓ పి.రవీందర్, ఎన్ఐసి జేడి రాంప్రసాద్, ఈడిఎం దుర్గారావు, ఇతర అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఆపరేటర్లు పాల్గొన్నారు.

# పిఆర్టియు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**అక్షిత, చిట్యాల:**

పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం 2024 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ను శుక్రవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆవిష్కరించారు. అనంతరం పిఆర్టియు చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో పట్టు కండువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో %ూ=ుఖయూ% చిట్యాల శాఖా అధ్యక్షుడు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అంబటి సత్తయ్య, యానాల ప్రతాపరెడ్డి, మిద్దెల శ్రీధర్, ఏదుల్ల నాగరాజు పాల్గొన్నారు...

# ప్రజా పాలన దరఖాస్తులను ప్రత్యేక వెబ్సైట్లో నమోదు చేస్తున్నారు...!

## జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా, ప్రజా పాలన,6 గ్యారంటీల దరఖాస్తుల డాటా కంప్యూటరికరణ చేస్తున్న జనగామ మున్సిపాలిటీ, జనగామ రూరల్ కు సంబంధించిన ఏర్పాట్లను క్రీస్తు జ్యోతి కాలేజీలో పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్, ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాలు, (12) మండలాలు, ఒక మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ లో భాగంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న డాటాను (ప్రజా పాలన ప్రత్యేక వెబ్సైట్లో ) నమోదు చేయుటకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు.



# ఇందిరమ్మ రాజ్యం అంటేనే ప్రజా పాలన

## జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి

**తాడ్వాయి అక్షిత ప్రతినిధి**

ఇందిరమ్మ రాజ్యం అంటేనే ప్రజా పాలన అని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణీ అన్నారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకురాల్ల సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక నెలలోపు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడం, మహాలక్ష్మి, గృహజ్యోతీ పథకాలతో మహిళా సాధికారత కొరకు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రేగ కళ్యాణి మాట్లాడుతూ నిజమైన మహిళా సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. మహిళామణుల అభివృద్ధిని కాంక్షించి కాంగ్రెస్ పార్టీ మహిళల కొరకు చాలా వినూత్న పథకాలు మానిఫెస్టోలో పెట్టీ, ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకు సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించి, మహిళా సాధికారత వైపు దూసుకుపోతున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఉచిత బస్ ప్రయాణంపై పబ్లిక్ స్పందన ఎలా ఉంది అనేది తెలుసుకోవడానికి జాతీయ రహదారిపై ఉన్న మహిళలను ప్రభుత్వం యొక్క తీరును అడుగుతూ మహిళా సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. అలాగే ప్రజా పాలన పేరుతో ఐదు గ్యారంటీల అమలుకు మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల అమలుకు దరకాస్తుల స్వీకరణ చేస్తూ పేద ప్రజల అభివృద్ధి కొరకు పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాలలో ముందుకు పోతూ మరింత మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లాలోని మహిళా నాయకులు అందరూ పాల్గొన్నారు.



# తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మార్పుకై కౌన్సిలర్స్ అత్యవసర భేటీ

**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:**

తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మార్పుకై కొలిక్కి వచ్చిన కౌన్సిలర్స్ గతంలో జరిగిన తుర్కయంజాల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నాలుగు సంవత్సరాలు గడిచిన నేపథ్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ మార్పు తథ్యం అని అనిపిస్తుంది. దీనికి సంబంధించి శుక్రవారం రోజు తుర్కయంజాల్లోని ఓ ఫామ్ హౌస్ లో 18మంది కౌన్సిలర్ లు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ యొక్క సమావేశానికి హాజరైన 18 మంది కౌన్సిలర్స్ ఒకే తాటిపైకి వచ్చి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ని ఎన్నుకునే సమాలోచనలో ఉన్నట్టు కనిపిస్తుంది. కొన్ని కారణాల వల్ల గైహాజరు అయిన 4 కౌన్సిలర్ లు కూడా వారికే మద్దతుగా లభించే ఆలోచన ఉన్నట్టు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్లు కోశిక ఐలయ్య,కళ్యాణ్ నాయక్,కౌన్సిలర్స్ కాకుమాను సునిల్, బాలప్ప, కంబాలపల్లి ధన్ రాజ్,బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి,కుంట ఉదయ్ శ్రీ గోపాల్ రెడ్డి,రొక్కం అనిత చంద్ర శేఖర్ రెడ్డి,వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, పుల్లగుర్రం కీర్తన విజయనంద్ రెడ్డి, గుండా భాగ్యమ్మ ధన్ రాజ్, తాలపల్లి సంగీత మోహన్ గుప్తా, మర్రి మాధవి మహేందర్ రెడ్డి,మేతరీ అనురాధ దర్శన్, కొంద్రు మల్లేష్,కో - ఆప్షన్ సభ్యులు కాకుమాను చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మనువాద పాలకులకు గుణపాఠం చెప్పాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రజా వ్యతిరేక మనువాద పాలకులకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలను సిద్ధం చేయాలని అందుకు పార్టీ శాఖలను పటిష్ట పర్చాలని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నిర్ణయించింది. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ కన్నం వెంకన్న అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి మాట్లాడుతూ దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం మనువాద భావజాలాన్ని పెంపొందిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర నాయకులు మంద రవి నాగెల్లి కొమురయ్య కుసుంబ బాబూరావు వంగల రాగసుధ కనకం సంధ్య నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ సింగతి మల్లికార్జున్ మాలి బాబురావు ఎండి ఇస్మాయిల్ కందికొండ కుమారస్వామి ఐతమ్ నాగేష్ కేశెట్టి సదానందం అప్పనపురి నర్సయ్య ఎగ్గేని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి అనుగ్రహం ఎల్లప్పుడు ఉండాలి ...మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మండలం ముక్కునూరు గ్రామంలోని అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి . ఈ సందర్భంగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరికీ అయ్యప్ప స్వామి అనుగ్రహం ఎల్లప్పుడు ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ , ఇబ్రహీంపట్నం మండల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంకాల కరుణాకర్ , ముక్కునూరు గ్రామ అధ్యక్షుడు దొడ్డి కరుణాకర్,ఎం ఆర్ ఆర్ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు చింతపట్ల కిరణ్,సల్మాన్ . గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కలను మలచడం స్ఫూర్తినిచ్చే అంశం

## -వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

డ్రాగన్ ఫ్రూట్ సాగు చేయడం మన వాతావరణానికి అనుకూలంగా మొక్కలను మలచడం స్ఫూర్తినిచ్చే అంశమని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి రఘునాథపాలెం మండలం శివాయిగూడెంలో రైతు బానోతు భీమ్లా నాయక్ డ్రాగన్ ఫ్రూట్స్ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వియత్నాం థాయిలాండ్ అమెరికా దేశాలలో పండే డ్రాగన్ ఫ్రూట్ ను తెలంగాణ లో వివిధ రకాల వెరైటీలలో పండించడం అభినందనీయమని అన్నారు. బ్లడ్ షుగర్ తగ్గించడం మలబద్ధకం సమస్యను నివారించడం ఎముకలను గట్టిపరచడం గుండె సంబంధ వ్యాధులను రాకుండా చూడడం ఈ పండు చేస్తోందన్నారు.ఒకసారి నాటితే డ్రాగన్ ఫ్రూట్ 20 ఏళ్ల పాటు దిగుబడి ఇస్తుందన్నారు. మంచి డిమాండ్ ఉన్న డ్రాగన్ ఫ్రూట్ తోటల పెంపకం ఎంతో లాభదాయకమని ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు సహకార సంఘం అధ్యక్షులు తాతా రఘురామ్ సాదు రమేష్ రెడ్డి మలీదు జగన్ ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు ఉన్నారు.

# పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇళ్ల స్థలాల పంపిణీ చేపట్టాలి

**అక్షిత, చిట్యాల**

పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు కోరుతూ శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు వినతి పత్రం అందజేశారు. చిట్యాల సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో నకిరేకల్ లో ఎమ్మెల్యే వీరేశం నివాస%శీ%లో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నివాసం లేని నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చిట్యాల మండలంలోని చిట్యాల, గుండ్రాంపల్లి , వట్టి మర్తి గ్రామాలలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం చేపట్టి ఏళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయని అన్నారు. వాటిని వెంటనే పూర్తి చేయటంతో పాటు ఉరుమడ్ల, చిన్న కాపర్తి, నేరడ, తాళ్ళవెళ్ళంల గ్రామాల్లోని పేదలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలని కోరారు. పిలాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాల్వల పనులు పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని, మండలంలోని ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అరూరి శ్రీను, జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల పార్టీ నాయకులు శీలా రాజయ్య, కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా, కల్లూరి కుమార స్వామి, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు...

# మంత్రిగా తొలిసారి స్వగ్రామానికి సీతక్క

## తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న మంత్రి

**ములుగు అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్ సీతక్క శుక్రవారం తొలిసారిగా స్వగ్రామం అయిన ములుగు మండలం జగ్గన్నపేటకు వెళ్లారు. మొదటగా తల్లిదండ్రులు సమ్మక్క సారయ్యల కాళ్ళకి దండంపెట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. కొద్ది సేవు అమ్మానాన్నలతో గడిపారు. ఈ క్రమంలో సమ్మక్క సారయ్యలు సీతక్కను చూసి ఆనందభాష్పాలతో మురిసిపోయారు.. అనంతరం జగ్గన్నపేటలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్రానికి మంత్రి అయినా గ్రామ బిడ్డనేనని అన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఎన్నికుం ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. ప్రజలు ఎలాంటి. అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కాంగ్రెస్, ప్రభుత్వం తరుపున సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి డాక్టర్ సీతక్కను శాలువాలతో సన్మానించారు. అంతకుముందు ఇంటిబిడ్డగా ఘనస్తాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి కూచన రవళీరెడ్డి. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఆధ్యక్షుడు బానోత్ రవిచందర్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మల్లాడి రాంరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేగ కళ్యాణి. ఏర్పవర్ల వెంకన్న, చాంద్పాషా, పాల్గొన్నారు.



